..అనే నేను

- వేడుకగా ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం
- ఆరోసారి కన్నా, ధూళిపాళ్ల, ఐదోసారి గొట్టిపాటి..
- నియోజకవర్గాల్లో పెద్దఎత్తున శ్రేణుల సంబరాలు









గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఉత్సాహంగా సీనియర్లు.. ఉత్సుకతతో తొలిసారి ఎన్నికైన వారు శుక్రవారం అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. ..అనే నేను అంటూ శుక్రవారం అమరావతిలోని అసెంబ్లీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత సీఎం చంద్రబాబు, ఆ తర్వాత ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణ స్వీకారం చేయించగా ఆ తర్వాత మంత్రులు, అక్షర క్రమంలో ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణ స్వీకారం చేశారు. అనే నేను.. శాసనసభ సభ్యుడిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతా.. అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. అయా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్ స్థానంలో ఉన్న బుచ్చయ్యచౌదరిని కలవడం ఆ తర్వాత చంద్రబాబు, లోకేశ్, పవన్‌కల్యాణ్‌లకు ఇతర సీనియర్ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలపగా ఆయా నేతలతో పాటు సహచరులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి తొలుత మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. సచివాలయంలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారాలను వారివారి నియోజకవర్గాల్లో శ్రేణులు ప్రత్యేకంగా తిలకించారు. టపాకాయలు కాల్చి, కేకులు కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఇక గుంటూరు, బాపట్ల నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికై మంత్రులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్ (మంగళగిరి), నాదెండ్ల మనోహర్(తెనాలి), అనగాని సత్యప్రసాద్(రేపల్లె), గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి) తొలుత ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఆరోసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), ధూళిపాళ్ల నరేంద్ర (పొన్నూరు)లు ఉన్నారు. అక్షర క్రమంలో పల్నాడు జిల్లాకు చెందిన యరపతినేని శ్రీనివాసరావు(గురజాల), ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట), జూలకంటి బ్రహ్మారెడ్డి(మాచర్ల), డాక్టర్ చదలవాడ అరవిందబాబు(నరసరావుపేట), భాష్యం ప్రవీణ్(పెదకూరపాడు) ప్రమాణం చేశారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ప్రమాణం చేయనున్నారు. బాపట్ల జిల్లాకు సంబంధించి వేగేశన నరేంద్రవర్మ(బాపట్ల), ఎంఎం .కొండయ్య(చీరాల), నక్కా ఆనంద్‌బాబు(వేమూరు), ఏలూరి సాంబశివరావు(పర్చూరు) ప్రమాణ స్వీకారం చేశారు. ఇక గుంటూరు జిల్లాకు సంబంధించి గళ్లా మాధవి(గుంటూరు పశ్చిమ), మొహమ్మద్ నసీర్ (గుంటూరు తూర్పు), బూర్ల రామాంజనేయులు(ప్రత్తిపాడు), తెనాలి శ్రావణ్ కుమార్(తాడికొండ)లు శాసనసభలో ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.


ప్రమాణం చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవి, ఎంఎం కొండయ్య

ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తా: నారా లోకేశ్

కూటమి నేతృత్వంలో కొలువైన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చే విధంగా పనిచేస్తుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన భావోద్వేగ క్షణాలను ఆస్వాదిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టి శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడం జీవితంలో మరపురాని మధుర ఘట్టమన్నారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం వినియోగిస్తానని తెలిపారు.

బాపట్ల జిల్లా నుంచి ప్రమాణం చేస్తున్న అనగాని సత్యప్రసాద్, నక్కా ఆనందబాబు












- గుంటూరు జిల్లా నుంచి ప్రమాణం చేస్తున్న నారా లోకేశ్, నరేంద్ర, శ్రావణ్‌కుమార్, రామాంజనేయులు, నాదెండ్ల మనోహర్, గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్
- పల్నాడు జిల్లా నుంచి కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున 2024 సం॥లో
16వ శాసనసభకు ఎన్నికై ప్రమాణ స్వీకారము చేసిన గౌరవనీయులు
ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,
ఉప ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు,
మంత్రులు మరియు శాసనసభ్యులందరికి మా హృదయపూర్వక అభినందనలు.
మన సొంత భూమి మీద మక్కువతో ఋణం తీర్చుకోవడానికి,
కుంటుబడిన రాష్ట్రాభివృద్ధి మెరుగు పరచటానికి మీ వంతుగా
ప్రజా క్షేత్రములో పోరాడి విజయం సాధించి వచ్చిన మీరు మీతో పాటు
విదేశాలలో స్థిరపడిన వారిని కూడా ప్రోత్సాహపరచవలసింది.
విన్నపము :
ఆంధ్ర రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం !
చీడ పురుగులతో పంట లేక రైతు చేతికి వచ్చిన
పంటకు గిట్టుబాటు ధర లేక మరియు GST భారంతో
రోజువారి కూలి పని చేసే వారి కన్న దుర్భర
జీవితంగా మారుతుంది. కావున రైతుల గురించి
ఆలోచించవలసినదిగా మనవి.

కనకమేడల వేణుగోపాలరావు
గుంటూరు. 9866661569

48 గంటల్లో నిందితులను పట్టుకుంటాం

బాపట్ల(ఆంధ్రజ్యోతి): యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనకు కారకులైన నిందితులను 48 గంటల్లో పట్టుకుని కోర్టులో హాజరుపరచాల్సిందిగా పోలీసులను ఆదేశించినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఘటనాస్థలిని పరిశీలించిన అనంతరం హోంమంత్రి బాపట్ల కలెక్టరేట్‌లో ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ శ్రీధర్, చీరాల ఎమ్మెల్యే కొండయ్యలతో సమీక్షించారు. గంజాయి మత్తు లోనా, లేకబ్లేడు బ్యాచ్ వల్ల ఈ దారుణం జరిగిందా అనేది విచారణలో తేలుతుందన్నారు.బాధిత కుటుంబానికి సత్వర సాయం కింద ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల పరిహారం హోంమంత్రి అనిత చీరాల ఎమ్మెల్యే కొండయ్యకు అందించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని కలిసి ప్రభుత్వం అందజేసిన రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

యువతిపై.. అత్యాచారం, హత్య

- ఈపూరుపాలెంలో దారుణ ఘటన
- చేనేత కుటుంబంలో అలుముకున్న విషాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత
- హతురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారం




చీరాల, జూన్ 21: ఇంటర్ వరకు చదివి కుట్టుమిషన్ నేర్చుకుని తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్న 21 ఏళ్ల యువతి కిరాతకుల చేతిలో బలైంది. బహిర్భూమికి వచ్చిన యువతిపై అత్యాచారం చేసిన అగంతుకులు హత్య చేశారు. ఈ దారుణ ఘటన చీరాల మండలం ఈపూరుపాలెం పంచాయతీలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు.. సుమారు ఎనిమిదేళ్ల క్రితం వారు నెల్లూరు జిల్లా గూడూరు మండలం ఇందూరు నుంచి ఈపూరుపాలెం వచ్చిన చేనేత కుటుంబం స్థానికంగా ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇద్దరు కుమార్తెలతో కలిసి తల్లిదండ్రులు మగ్గం పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంటర్ వరకు చదివిన పెద్ద కుమార్తె కరోనా సమయం నుంచి ఇంటి వద్దే ఉంటుంది. టైలరింగ్ నేర్చుకుని కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుంది. అయితే శుక్రవారం ఉదయం సుమారు 5.40 గంటల సమయంలో ఆమె ఇంటికి సమీపంలోని రైలు పట్టాల ఆవతలకు బహిర్భూమికి వెళ్లింది. ఎంత సేపటికి ఆమె రాకపోవడంతో తండ్రి వెతుకుతూ రైలుపట్టాల వైపు వెళ్లాడు. అక్కడ మహిళలు ఉండటంతో వెనుదిరిగి వచ్చాడు. మరో అరగంట తర్వాత మళ్లీ వెళ్లాగా ఆ ప్రాంతంలో కుమార్తె చెప్పులు ఒక చోట, వాటర్ బాటిల్ ఒక చోట, మృతదేహం మరోచోట ఉండటాన్ని గమనించి చుట్టుపక్కల వారికి చెప్పాడు. ఆ తర్వాత పోలీసులు వచ్చి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. తమకు ఎవరిపైనా అనుమానం లేదని, అయితే ఆ ప్రదేశంలో కొందరు యువకులు గోడలపై కూర్చుంటారని, అందులో ఒకరిద్దరు ఈ ప్రాంతానికి చెందినవారని హతురాలి తండ్రి చెప్పాడు. అందుకు సంబంధించి కొందరు అనుమానితులను గుర్తించామని, వారిని మీరు గుర్తుపట్టాల్సి ఉంటుందని ఎస్పీ మృతురాలి తల్లిదండ్రులకు తెలిపారు. ఐజీ త్రిపాఠి ఎస్పీతో కలిసి ఘటనాస్థలిని పరిశీలించారు.

చంద్రబాబు ఆదేశాలతో ఘటనాస్థలికి హోంమంత్రి

విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు వెంటనే హోం మంత్రి అనితను సంఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించాలని ఆదేశించారు. దీంతో హోం మంత్రి స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య, కలెక్టర్ రంజిత్‌బాషా, జేసీ శ్రీధర్, ఎస్పీ వకుల్ జిందాల్‌లతో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హతురాలి తల్లిదండ్రులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిందితులను 48 గంటల్లో పట్టుకుని తగిన శిక్ష పడేలా చేస్తామని భరోసా కల్పించారు. చీరాల ఏరియా వైద్యశాలలో ఉన్న సుచరిత మృత దేహాన్ని హోం మంత్రి పరిశీలించారు.


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న హోం మంత్రి అనిత తదితరులు

శుభాభినందనలు

పల్నాటి పౌరుషంతో గురజాల శాసనసభకు అత్యధిక మెజారిటీతో ఎన్నికై శాసనసభలో
శుక్రవారం ప్రమాణా స్వీకారం చేసిన సమర్ధ రాజకీయ నాయకులు, పల్నాటి ముద్దుబిడ్డ,
మాట తప్పని మడమ తిప్పని సుగుణశీలి, ప్రియ మిత్రులు, మాకు అత్యంత ఆప్తులు, ఆత్మీయులైన
శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారికి
హృదయపూర్వక శుభాభినందనలు.
వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ...
KALYANI ADS 9849363669
శ్రీనాథ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్నాటక
ENNESS REALTY
Andhra Pradesh Telangana Karnataka
కారంపూడి కోల్డ్ స్టోరేజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
కారంపూడి, పల్నాడు జిల్లా
శ్రీ వెంకటరమణ స్టోన్ క్రషర్స్
వంకాయలపాడు, పల్నాడు జిల్లా
కర్నాటి నాగేశ్వరరావు
కర్నాటి శ్రీకర్ మేనేజింగ్ డైరెక్టర్
కర్నాటి శ్రీనాథ్ డైరెక్టర్

కోర్ బ్రాంచెస్‌లో బెస్ట్ సివిల్ ఇంజనీరింగ్

కౌన్సెలింగ్ గైడెన్స్

ఇంజనీరింగ్ అంటే కంప్యూటర్ సైన్స్ అన్నట్లుగా రోజులు మారాయి. నిజానికి కోర్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ లేదు. ఇంజనీరింగ్ మూలపుటమ్మలుగా ప్రసిద్ధి చెందిన మూడింటిలో సివిల్ ఒకటి కాగా మెకానికల్, ఎలక్ట్రికల్ తతిమా రెండూ. ఇప్పుడు ఉన్న ఇంజనీరింగ్ బ్రాంచ్‌లన్నింటికీ మాతృకలు ఇవే. అయితే కంప్యూటర్ మోజులో ప్రపంచవ్యాప్తంగా చాన్నాళ్ళుగా సివిల్ ఇంజనీరింగ్‌కు ఆదరణ బాగా తగ్గింది. ఆ నేపథ్యంలో సదరు డిసిప్లిన్ అవసరాన్ని, అవకాశాలను **రాయపూర్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు** తార్కికంగా వివరించారు.



భౌతికంగా లేదంటే సహజంగా ఏర్పాటైన కట్టడాల డిజైన్, నిర్మాణం, నిర్వహణ కలగలిసిన వృత్తిపరమైన డిసిప్లిన్ సివిల్ ఇంజనీరింగ్. పబ్లిక్ వర్క్స్ అంటే రహదారులు, వంతెనలు, కాల్వలు, డ్యామ్‌లు, ఎయిర్‌పోర్టులు, మురుగునీటి వ్యవస్థలు, పైప్‌లైన్‌లు, భవనాలకు సంబంధించిన స్ట్రక్చరల్ కాంపోనెంట్స్, రైల్వేలు, వాటర్ సప్లయ్, ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు, నివాస గృహాలు సహా భూమి, నీరు, పర్యావణం, సివిలైజేషన్ అలాగే సంబంధిత ప్రాసెసస్‌కు సంబంధించినవన్నీ సివిల్ ఇంజనీరింగ్‌లోకే వస్తాయి.

రిలేటెడ్ బ్రాంచ్‌లు

సివిల్(కన్‌స్ట్రక్షన్), సివిల్(పబ్లిక్ హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్) ఇంజనీరింగ్, సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, సివిల్ అండ్ రూరల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్(కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ), సివిల్ ఇంజనీరింగ్(ఎన్విరాన్‌మెంట్ అండ్ పొల్యూషన్ కంట్రోల్), సివిల్ ఇంజనీరింగ్(పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్), సివిల్ ఇంజనీరింగ్(రూరల్ ఇంజనీరింగ్), సివిల్ టెక్నాలజీకి తోడు ప్లానింగ్, ఆర్కిటెక్చర్‌కు అందులోని ఉప విభాగాలకూ ఇదే మాతృక.



అవకాశాలు

ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో సివిల్ ఇంజనీర్లకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రభుత్వ అంటే మున్సిపల్ కార్పొరేషన్స్, వాటర్ బోర్డులు, ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ, న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, మెట్రోరైల్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఢిల్లీ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, రైల్వేస్, ఇరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, నేషనల్ హైడ్రో-ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్, డిఫెన్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, ఆర్ఐటీఈఎస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులు, వివిధ సంస్థలకు చెందిన బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ విభాగాలు సహా ఈ జాబితాకు అంతు లేదు. అలాగే అసిస్టెంట్, ఇంజనీర్, అసిసెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీఫ్ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు ప్రభుత్వ సంస్థల్లో ఉంటాయి.

- అదే ప్రైవేట్ సెక్టర్‌లోకి వస్తే ట్రైనీ ఇంజనీర్‌తో మొదలై చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వరకు వేర్వేరు హోదాల్లో ఉద్యోగాలు ఉంటాయి. కన్‌స్ట్రక్షన్, డిజైన్ విభాగాల్లో సివిల్ ఇంజనీర్ సేవలు అవసరమవుతాయి. కాడ్(సీఏడీ) సాఫ్ట్‌వేర్‌పై పరిజ్ఞానానికి తోడు ఫైనైట్ ఎలిమెంట్ అనాల్సిస్ అలాగే అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకుంటే ప్రైవేటు సంస్థల్లో ఎదుగుదలకు ఢోకా ఉండదు. ఆరంభంలో రెండున్నర నుంచి మూడున్నర లక్షల రూపాయల మేర వార్షిక ప్యాకేజ్ ఉంటుంది. ప్రైవేటు రంగంలో ముఖ్యంగా ఎల్ అండ్ టి మొదలుకుని టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, గ్యామన్ ఇండియా, గ్యామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ఒమెక్స్, సూపర్‌టెక్, షాపూర్‌జి అండ్ పల్లోంజి గ్రూప్, జీఎంఆర్ గ్రూప్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హిందుస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అశోకా బిల్డ్‌కాన్, బిఎల్ కాశ్యప్ అండ్ సన్స్ లిమిటెడ్, కన్సాలిడేటెడ్ కన్‌స్ట్రక్షన్ కన్సార్టియం లిమిటెడ్, ఎస్సార్ గ్రూప్, ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, జేపీ గ్రూప్, నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్, పుంజ్ లాయిడ్ తదితరాలు అతి పెద్ద కన్‌స్ట్రక్షన్ కంపెనీల్లో కొన్ని మాత్రమే.

అవసరం

సివిల్ ఇంజనీరింగ్ విషయంలో ప్రమోషన్ కార్యకలాపాలు చాలా అవసరం, కీలకం కూడా. కన్‌స్ట్రక్షన్ పరిశ్రమ, సంబంధిత సంస్థలు, వ్యవస్థలు అలాగే మీడియా ఇందుకు చేతులు కలపాల్సిన అవసరం ఉంది. రెగ్యులేటరీ వ్యవస్థలు, ప్రొఫెషనల్ సంస్థలతో కూడా కలిసి పనిచేయాలి. పే ప్యాకేజ్‌తో మొదలుపెట్టి కరికులమ్‌లో ఇండస్ట్రీ నిర్దేశిత థియరటికల్ కాన్సెప్ట్స్, నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలి. అన్నింటికీ మించి అటు ఇండస్ట్రీ ఇటు విద్యా సంస్థలు చేతులు కలపాలి. వివిధ ఇంజనీరింగ్ విభాగాల మధ్య విద్యా సంస్థల్లో సీట్లు - భర్తీ విషయంలోనూ శాస్త్రీయ విధానాన్ని అమలు చేయాలి. ఒక జాబ్‌కు ఉన్న డిమాండ్, వేకెన్సీలను దృష్టిలో పెట్టుకుని ఇదంతా జరిగితే ఇంజనీరింగ్ విద్యావ్యవస్థలో మంచి రోజులు రావడమే కాదు, ఫలితాలూ బాగుంటాయి.

దిక్సూచి DIKSUCHI

జేఎన్‌టీయూహెచ్‌లో ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూహెచ్)కి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ ఇన్నోవేటివ్ లెర్నింగ్ అండ్ టీచింగ్(డీఐఎల్‌టీ)- ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో కోర్సు వ్యవధి ఆర్నెల్లు. ప్రతి కోర్సులో మూడు థియరీ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో సబ్జెక్టుకు రెండు నెలల సమయం, 24 తరగతులు, మూడు క్రెడిట్‌లు నిర్దేశించారు. సాయంత్రం ఆరున్నర నుంచి ఎనిమిదిన్నర వరకు ఆన్‌లైన్ సెషన్స్ ఉంటాయి. కనీసం 75 శాతం అటెండెన్స్ తప్పనిసరి. అదనంగా ఒక నెల ప్రాజెక్ట్ వర్క్ చేయాల్సి ఉంటుంది. దీనికి ఆరు క్రెడిట్‌లు ఉంటాయి. కోర్సులో భాగంగా అసైన్‌మెంట్‌లు, ఎండ్ ఎగ్జామినేషన్ ఉంటాయి. అసైన్‌మెంట్‌లకు 40 శాతం, ఎండ్ ఎగ్జామినేషన్‌కు 60 శాతం వెయిటేజీ ఇస్తారు. ఫ్యాకల్టీ మెంబర్లు, ఉద్యోగస్తులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో అడ్మిషన్స్ ఇస్తారు. యూనివర్సిటీకి చెందిన టీచింగ్&నాన్ టీచింగ్ సిబ్బంది, అకడమిక్ స్టూడెంట్స్‌కు కోర్సు ఫీజులో 40 శాతం రాయితీ లభిస్తుంది.

క్లౌడ్ అండ్ డెవోప్స్ కోర్సు: ఇందులో క్లౌడ్ టెక్నాలజీ ఏడబ్ల్యూఎస్ & మైక్రోసాఫ్ట్ అజ్యూర్, కంటిన్యూయస్ ఇంటిగ్రేషన్/కంటిన్యూయస్ డిప్లాయ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవిజనింగ్ సబ్జెక్టులు ఉంటాయి.

డేటా సైన్స్ అండ్ జనరేటివ్ ఏఐఎల్‌ఎల్‌ఎమ్ కోర్సు: ఇందులో పైథాన్ ప్రోగ్రామింగ్, మెషిన్ లెర్నింగ్-డీప్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ అండ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ సబ్జెక్టులు ఉంటాయి.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి డిప్లొమా/యూజీ/పీజీ పూర్తిచేసిన/చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్స్‌కు సంబంధించి ప్రాథమిక పరిజ్ఞానం, ఏదేని ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌పై అవగాహన తప్పనిసరి.

- **కోర్సు ఫీజు:** రూ.25,000
- **అడ్మిషన్ ఫీజు:** రూ.1000
- **రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 20
- **దరఖాస్తుల పరిశీలన:** జూలై 31
- **ఆన్‌లైన్ మోడ్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్:** ఆగస్టు 1 నుంచి 7 వరకు
- **అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ:** ఆగస్టు 14
- **అడ్మిషన్ పొందిన అభ్యర్థుల జాబితా విడుదల:** ఆగస్టు 17
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** ఆగస్టు 20 నుంచి
- **ప్రోగ్రామ్‌ల ముగింపు:** 2025 ఫిబ్రవరి 19న
- **వెబ్‌సైట్:** www.jntuh.ac.in

పీజేటీఎస్‌ఏయూలో యూజీ ఎన్ఆర్ఐ కోటా

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్‌ఏయూ)-ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కోటా కింద బీఎస్సీ ఆనర్స్, బీటెక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. విదేశాల్లో నివశిస్తున్న ఎన్ఆర్ఐ అభ్యర్థులు, ఎన్ఆర్ఐలు స్పాన్సర్ చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపీసీ, బైపీసీ స్ట్రీమ్‌లలో అడ్మిషన్స్ నిర్వహిస్తారు. అకడమిక్ మెరిట్(ఇంటర్/పన్నెండోతరగతి మార్కులు) ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు రూ.9,53,450లకు డీడీ, రూ.46,550ల నగదుతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. వీరికి ఫీ రీయింబర్స్‌మెంట్, ప్రభుత్వ రాయితీలు లభించవు. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు.

- **బీటెక్ స్పెషలైజేషన్‌లు:** ఫుడ్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్
- **బీఎస్సీ ఆనర్స్ స్పెషలైజేషన్‌లు:** అగ్రికల్చర్, కమ్యూనిటీ సైన్స్

బైపీసీ స్ట్రీమ్ కళాశాలలు-సీట్లు: హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్‌లో బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చర్ 10 సీట్లు; నిజామాబాద్-రుద్రూర్‌లోని కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) 1 సీటు; హైదరాబాద్-సైఫాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్‌లో బీఎస్సీ ఆనర్స్ కమ్యూనిటీ సైన్స్ 2 సీట్లు ఉన్నాయి.

ఎంపీసీ స్ట్రీమ్ కళాశాలలు-సీట్లు: సంగారెడ్డి-కందిలోని కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌లో బీటెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) 3 సీట్లు; నిజామాబాద్-రుద్రూర్‌లోని కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) 1 సీటు; హైదరాబాద్-సైఫాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్‌లో బీఎస్సీ ఆనర్స్ కమ్యూనిటీ సైన్స్ 2 సీట్లు ఉన్నాయి.

అర్హత వివరాలు: బైపీసీ స్ట్రీమ్ కింద అప్లయ్ చేసుకోవాలంటే గుర్తింపు పొందిన బోర్డు(ఇండియన్/విదేశీ బోర్డు) నుంచి బయలాజికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

- ఎంపీసీ స్ట్రీమ్ కింద అప్లయ్ చేసుకోవాలంటే ఏదేని ఇండియన్/విదేశీ బోర్డు నుంచి మేథమెటిక్స్, ఫిజికల్ సైన్సెస్ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండోతరగతి పూర్తిచేసి ఉండాలి.
- అభ్యర్థుల వయసు 2024 డిసెంబరు 31 నాటికి 17 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి.

ముఖ్య సమాచారం

- **ప్రాసెసింగ్ ఫీజు:** రూ.5,000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 31
- **వెబ్‌సైట్:** www.pjtsau.edu.in



నీలిట్‌లో డిప్లొమా, డిగ్రీ, పీజీ

అగర్తలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(నీలిట్)- ఇంజనీరింగ్ డిప్లొమా, బీసీఏ, ఎమ్మెస్సీ(ఐటీ) ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అకడమిక్ మెరిట్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ఇంజనీరింగ్ డిప్లొమా: ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఇందులో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఒక్కోదానిలో 60 సీట్లు చొప్పున మొత్తం 120 సీట్లు ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి కనీసం 35 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

బీసీఏ(బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్): ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఇందులో 40 సీట్లు ఉన్నాయి.

అర్హత: మేథ్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టులలో ఏవేని రెండు సబ్జెక్టులతో ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు; మూడేళ్ల వ్యవధి గల ఏదేని ఇంజనీరింగ్ డిప్లొమా పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు.

ఎమ్మెస్సీ(ఐటీ): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో మొత్తం 30 సీట్లు ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బీఎస్సీ(ఐటీ/సీఎస్)/బీసీఏ/బ్యాచిలర్ డిగ్రీ(కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. మేథ్స్ ఒక సబ్జెక్ట్‌గా ఇంటర్‌తో పాటు బీఎస్సీ/బీకాం/బీఏ పూర్తిచేసినవారు కూడా అర్హులే.

- **ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 28
- **ఎంపికైన అభ్యర్థుల మొదటి లిస్ట్ విడుదల:** జూలై 4న
- **వెబ్‌సైట్:** nielitagtadmission.in

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/w3c3dM3లో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి



పీరియాడిక్ యాక్షన్ డ్రామా

'విరుపాక్ష', 'బ్రో' చిత్రాల తర్వాత సాయిదుర్గ తేజ్ నటిస్తున్న కొత్త చిత్రం షూటింగ్ ఇటీవల ప్రారంభమైంది. రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. చుట్టూ ల్యాండ్ మైన్లు, మధ్యలో ఎడారి భూమిలో ఓ పచ్చని చెట్టు.. ఉన్న ఈ పోస్టర్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఓ యూనివర్సల్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా ఉంటుందని పోస్టర్ చూడగానే అర్థమవుతుంది. నిర్మాతలు మాట్లాడుతూ 'గ్రాండ్ స్కేల్‌లో భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరో సాయి పాత్ర చాలా శక్తిమంతంగా ఉంటుంది. ప్రత్యేకంగా రూపొందించిన భారీ సెట్‌లో ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తాం' అని చెప్పారు.

మా ఊరు శ్రీకాకుళం..



'వెన్నెల' కిశోర్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న చిత్రం 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. రైటర్ మోహన్ దర్శకత్వంలో వెన్నపూస రమణారెడ్డి నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాలోని 'మా ఊరు శ్రీకాకుళం' పాటను దర్శకుడు హరీశ్ శంకర్ విడుదల చేశారు. శ్రీకాకుళం గొప్పతనం వివరిస్తూ రామజోగయ్య శాస్త్రి రాసిన పాటను మంగ్లీ పాడారు. సునీల్ కశ్యప్ స్వరపరిచారు. ఈ సందర్భంగా హరీశ్ శంకర్ మాట్లాడుతూ 'ఈ సినిమా టైటిల్ ఫన్నీగా ఉంది. మోహన్ రచయితగా నాకు చాలా కాలం నుంచి తెలుసు. పాట విజువల్స్ బాగున్నాయి. మంగ్లీ బాగా పాడింది. వెన్నెల కిశోర్ నుంచి ఒక డిఫరెంట్ సినిమా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నా' అన్నారు. ఈ చిత్రానికి పాటలు: రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, ఫొటోగ్రఫీ: మల్లికార్జున్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాజేశ్ రామ్, సమర్పణ: లాస్య రెడ్డి.

ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా



తమిళ అగ్రహీరోలు రజనీకాంత్, కమల్ హాసన్ యాక్షన్ బాట పట్టారు. 'విక్రమ్', 'జైలర్' చిత్రాలతో వీరిద్దరూ తమిళంలోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో సంచలన విజయాలు అందుకున్నారు. దీంతో తదుపరి చిత్రాలు కూడా ఇదే జానర్లో చేస్తున్నారు. మణిరత్నం దర్శకత్వంలో కమల్‌హాసన్ 'థగ్‌లైఫ్' కూడా యాక్షన్ ప్యాక్డ్‌గా ఉండబోతోంది. అలాగే శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'భారతీయుడు 2' చిత్రంలో పోరాట ఘట్టాలపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. 'జైలర్' ఊపులో రజనీకాంత్ సైతం ఇలాంటి చిత్రాలకు పెద్ద పీట వేస్తున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'వేట్టయాన్'. 'జై భీమ్' ఫేమ్ జ్ఞానవేల్ రాజా దర్శకుడు ఇందులో రజనీకాంత్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ పాత్రలో కనిపించనున్నారు. చిత్రీకరణ చివరి దశలో ఉంది. 'వేట్టయాన్' తర్వాత రజనీకాంత్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం చేస్తున్నారు. అయితే రజనీకాంత్ ఈ సినిమాలో కూడా ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గానే కనిపించనున్నారని కోలీవుడ్ టాక్. మానవ అక్రమ రవాణాను అడ్డుకునే నిజాయితీపరుడైన పోలీస్ ఆఫీసర్‌గా, క్రిమినల్స్‌ను ఏరివేసేందుకు ఎంతకైనా తెగించే ఖాకీగా ఆయన శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారట.

ఈసారి కూడా ఓటమి లేదు



'ఇప్పటిదాకా ఒక్క ఫైట్ కూడా ఓడిపోలేదు, ఈ సారి కూడా ఓడిపోను, బాగా ప్రిపేరయ్యి వచ్చాను.. చూసుకుందాం రా' అంటూ ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు ప్రభాస్. భారతీయ సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కల్కి 2898 ఏడీ' చిత్రం కోసం ప్రభాస్ చెప్పిన డైలాగ్ ఇది. ఈ నెల 27న ఈ చిత్రం విడుదలవుతోంది. శుక్రవారం చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా డేరింగ్ స్టంట్స్ చేశారు. కమల్‌హాసన్ పూర్తిగా సరికొత్త లుక్‌లో ఆశ్చర్యపరిచారు. బుజ్జితో కలసి ప్రభాస్ చేసిన సాహసాలు, పోరాట ఘట్టాల్లో దిశా పటానీ మెరుపులతో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ప్రభాస్, దీపికా పదుకొనే జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ దర్శకుడు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి. అశ్వనీదత్ నిర్మిస్తున్నారు.

ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతం



ఇటీవలే ముంబైలో 'కల్కి' చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అమితాబ్ బచ్చన్ నిర్మాత సి. అశ్వనీదత్ పాదాలకు నమస్కరించబోగా, ఆయన సున్నితంగా వారించారు. ఆ తర్వాత అమితాబ్ పాదాలకు అశ్వనీదత్ నమస్కరించారు. అమితాబ్ లాంటి దిగ్గజ నటుడు తన వయసు, స్టార్‌డమ్‌ను పక్కనపెట్టి నిర్మాతకు ఎంతో గౌరవం ఇస్తూ పాదాభివందనం చేయడం ఆయన సంస్కారం, గొప్ప మనసుకు నిదర్శనం అని నెటిజన్లు కొనియాడారు. ఆ సంఘటనపై నిర్మాత అశ్వనీదత్ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అసలు అమితాబ్ ఆ రోజు ఈవెంట్‌లో అలా చేస్తారని తాను ఊహించలేదని చెప్పారు. 'నేను తేరుకొని ఆయనకు ప్రతి నమస్కారం చేయడానికి కొంచెం సమయం పట్టింది. అమితాబ్‌బచ్చన్ భారతీయ సినిమా యోధుడు ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన వ్యక్తిత్వానికి మరోసారి అభివందనం చేస్తున్నా'నని తెలిపారు.





రివర్స్ లవ్‌స్టోరీ

ఆంగ్లంలో 'లవ్' అనే నాలుగు అక్షరాలను రివర్స్ చేస్తే 'ఈవోల్' అని వస్తుంది. ఆ టైటిల్‌తో ఓ రివర్స్ లవ్‌స్టోరీ వస్తోంది. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డురాజు హీరోలుగా, జెన్నిఫర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో దర్శకనిర్మాత రామ్ యోగి వెలగపూడి శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ 'ఇద్దరు స్నేహితుల మధ్య కుదిరిన అవగాహన నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. వాణిజ్య విలువలతో క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించాను. హైదరాబాద్, వైజాగ్‌లో షూటింగ్ జరిగింది' అని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సునీల్ కశ్యప్, ఫొటోగ్రఫీ: తేడా బ్యాచ్ సినిమా టీమ్, ఎడిటింగ్: విజయ్.

బుజ్జిమేక.. బుజ్జిమేక



గ్రామీణ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'పొట్టేల్'. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ముఖ్య పాత్రధారులు. సాహిత్ మోత్కూరి దర్శకుడు. ఇప్పటి వరకూ విడుదలైన మూడు పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి. తాజాగా నాలుగో పాటను శుక్రవారం విడుదల చేశారు. 'బుజ్జి మేక.. బుజ్జిమేక' అంటూ సాగే ఈ పాటను కాసర్ల శ్యామ్ రాయగా, కాలభైరవ పాడారు. శేఖర్‌చంద్ర స్వర పరిచారు. పాటలో విజువల్స్ ఆకట్టుకొనేరీతిలో ఉన్నాయి. హార్ట్ టచింగ్ సాంగ్‌గా దర్శకుడు చిత్రీకరించారు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిశాంక్ రెడ్డి కుడితి, సురేశ్‌కుమార్ నడిగే నిర్మాతలు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/DiKTPSo లో చదవండి.



వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న చంద్రబాబునాయుడు

ఎన్టీఆర్‌కు నివాళి

తుళ్లూరు, జూనఖ 21: ఎప్పటిలాగే వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండల వేసి నివాళి అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం అసెంబ్లీలో అడుగు పెట్టారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు వెంకటపాలెం గ్రామస్తులు, అమరావతి రైతులు ఘనస్వాగతం ఏర్పాటు చేశారు. నారా చంద్రబాబు నాయుడు అను నేను.. అని పూలతో అలంకరించారు. జై బాబు, జైజై బాబు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మంత్రి అచెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, కూటమి ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడితో పాటు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించి అసెంబ్లీకి వెళ్లారు.

రైలు నుంచి జారి వ్యక్తి మృతి



ట్రాక్ పక్కన పడి ఉన్న మృతదేహం

తెనాలి క్రైం, జూన్ 21: విజయవాడ నుంచి తిరుపతి వెళుతూ రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన చుండూరు రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. తెనాలి రైల్వేపోలీసులు శుక్రవారం తెలిపిన వివరాల మేరకు చుండూరు రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం పడిఉందన్న సమాచారంతో వెళ్ళి పరిశీలించగా సుమారు 40-45సంవత్సరాల వయసుగల గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతిచెందాడు. మృతదేహం వద్ద ఇతర ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



ఉద్యోగావకాశాలు

➾ కాలేజీ హాస్టల్‌లో పనిచేయుటకు వంట వారు కావలెను. హాస్టల్‌లో 50 మంది వరకు ఉంటారు. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించవలెను. వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్ రోడ్, తెనాలి. సెల్ : 9290769284.
AJG-191367

➾ Intel High School, Perecherla Wanted Part Time, English Teachers to Teach 10 th English, Rs. 5000/- Per Hour. Contact : 99080 98073.
RK-2116

➾ మెడికల్ షాపులో పనిచేయుటకు కంప్యూటర్ బిల్లింగ్ అనుభవం కలిగిన ఫార్మాసిస్టు మరియు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి కల వారు ఆదివారం రామన్నపేట 1/4, ప్రభావతి గారి హాస్పిటల్ నందు సంప్రదించగలరు సెల్: 9849230580
RK-1203

➾ EXPERIENCED NUR, LKG & UKG, I, II MOTHER TEACHERS & HINDI, ENGLISH AND SOCIAL TEACHERS (III -V), SRI VIDHYA HIGH SCHOOL, NGO'S COLONY, GUNTUR. CONT : 9701022900, 91103 19031.
SSDAM-1301

➾ గుంటూరు లోని ప్రముఖ స్వీట్స్ షాపులో సిబ్బంది కావలెను. క్యాషియర్, సేల్స్ మరియు సహాయకులు, పురుషులు, మరియు స్త్రీలు ఆసక్తి ఉన్న వారు మీ రెజ్యూమ్‌ని వాట్సాప్ చేయండి. Whatsapp no. 9492473175
AJG-191286

➾ ది గ్రాండ్ మ్యాట్రిమోనియల్ సర్వీసెస్ నందు పనిచేయుట కొరకు మహిళా ఉద్యోగులు కావలెను. సంప్రదించండి. ఫోన్ : 82972 76969, 90520 31777
AJG-191453

➾ Wanted Female educational counselors for a reputed organization. Qul: Any Degree. Call: +91 81860 89646
AJG-191294

➾ నరసరావుపేటలో ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి Ph : 9182964280
AJG-191406

➾ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లాలో 6 నుండి 10వ తరగతి వరకు విద్యా బోధనకు B.Sc చదివిన ఉపాధ్యాయుడు కావలెను. సంప్ర॥ 9985978380, 9440632175.
AJG-191360

➾ S.M.R. మార్కెటింగ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు. Opp హోలీ బోటిక్ రమ్య అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెంబర్ 205. గుంటూరు. 9440271577, 8309203587
RK-2393

➾ SOLAR TECHNICIANS & MARKETING EXECUTIVES ITI, DIPLOMA & B.Tech (ELECTRICAL) 2 YRS EXP. GM SOLAR SYSTEMS (TATA POWER SOLAR DEALERS) @ GUNTUR & HYD. Ph: 7075754209
AJH-275

బిజినెస్ ఆఫర్

➾ నెలకు లక్ష రూపాయలు. ఆపైన 1 సం॥కు 25 లక్షలు, ఆపైన సంపాదించవలసిన అవసరం ఉన్నాదా. అయితే ఈ నెంబరుకు కాల్ చేయండి. 9949796940. అడ్రస్ : విజయా శాండిల్ ఉడ్ ఫాం లాండ్స్, కానూరు
AJB-194708

PLOT FOR SALE

➾ నరసరావుపేట NH 167A అనుకొని DTPC అప్రూవుడ్ లే అవుట్‌లో ఒపెన్ ప్లాట్స్, ఇండ్లు అతి తక్కువ ధరలో కలవు. సంప్రదించండి Ph : 9581859555.
AJG-191407

➾ రాజధాని గుంటూరు-విజయవాడలో 15 వెంచర్లలో CRDA ప్లాట్స్ పూలింగ్ ల్యాండ్స్, అపార్ట్‌మెంట్స్, పొలాలు మీకు అందుబాటు ధరలలో కలవు. సెల్ : 93904 51999.
AJO-183933

ఇల్లు అమ్మకము

➾ రాజధాని అమరావతి తాడికొండలో 175 గజాల్లో 4 అంతస్తుల బిల్డింగ్ మూడు 2BHKs, పెంట్ హౌస్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకానికి కలదు. సంప్ర॥ 7989666680.
AJG-191148

FLAT FOR SALE

➾ గుంటూరు సిటీ, అమరావతి రోడ్‌కు దగ్గరలో వారాహి ఇన్‌ఫ్రా "నంది హోమ్స్" లో 3X విల్లాస్ మరియు సత్తెనపల్లిలో "షణ్ముఖ రాయల్" గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో అపార్ట్‌మెంట్స్, విల్లాస్ & డూప్లెక్స్ హౌసెస్ అమ్మకమునకు కలవు. ఫుల్ ఫినిష్డ్ రెడీ టు ఆక్యుపై. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. AP RERA NO. P07150120231. సంప్ర. 97016 89312
AJG-89

అద్దెకు

➾ అరండల్‌పేట, 13/2 షాపు/ఆఫీసు మొదటి రెండవ అంతస్తులు attached bathrooms : 9490187580
AJH-0291

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



జడ్పీలో.. జలగలు

● పాతుకుపోయిన వైసీపీ భక్త బృందం!
● సాధారణ బదిలీలలో భారీ మార్పులు ఉండే అవకాశం
● ముఖ్య అధికారులకు తప్పని స్థాన చలనం

గుంటూరు సిటీ, జూన్ 21: గుంటూరు జిల్లా పరిషత్‌లో కొందరు ఉద్యోగులకు ఇంకా వైసీపీ మత్తు వదల్లేదు. పాత ప్రభుత్వమే అధికారంలో ఉందన్న భ్రమలో విహరిస్తున్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో వైసీపీ నేతలను అడ్డం పెట్టుకుని బదిలీలు కాకుండా పాతుకుపోయిన వారంతా ఆ మేరకు స్వామి భక్తిని ప్రదర్శిస్తూనే వున్నారు. ఇక్కడ దీర్ఘకాలికంగా పాతుకుపోయిన ఉద్యోగులు ఒక కోటరీగా మారి జిల్లా పరిషత్‌కు సంబంధించిన అనేక ముఖ్య విషయాల్లో చాలా గోప్యత పాటిస్తున్నారు. ప్రభుత్వం మారినా ఇంకా అదే మూస ధోరణిలో జడ్పీ ఉద్యోగులు వ్యవహరిస్తూ ఉండటం మిగిలిన వారిలో అసహనం కలిగిస్తోంది. ఎన్నికల సమయంలో వైసీపీకి పూర్తి అనుకూలంగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు సైతం కీలక స్థానాల్లో ఉండటం పట్ల పలువురు ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద త్వరలో జరగనున్న సాధారణ బదిలీల్లో జిల్లా పరిషత్ పూర్తి ప్రక్షాళన జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

ఎక్కువ మంది వాళ్లే...

ఒకప్పుడు జిల్లా పరిషత్‌లో ప్రభుత్వం ఏదైనా అన్ని వర్గాలకు చెందిన ఉద్యోగులు వుండే వారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పాత పద్ధతికి పాతర పడింది. టీడీపీకి చెందిన వారని ముద్ర వేసి మరీ చాలామంది ఉద్యోగులను బదిలీ చేశారు. ఎమ్మెల్యేలు చెప్పారన్న సాకుతో చివరకు మహిళా ఉద్యోగులను కూడా సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారు. అర్హత లేనప్పటికీ వైసీపీ అనుకూల ఉద్యోగులను అందలం ఎక్కించారు. మూడేళ్ళ గడిచి బదిలీకి అవకాశం ఉన్నప్పటికీ టీడీపీ సానుభూతి పరులుగా ముద్ర పడిన ఉద్యోగులను గుంటూరు జడ్పీకి రాకుండా అడ్డుకున్నారు. సామాజిక వర్గం ఆధారంగా జిల్లా పరిషత్ ఉద్యోగులకు పార్టీలు అంటకట్టి సుదూర ప్రాంతానికి బదిలీచెయ్యటం గత ప్రభుత్వంలో యధాలాపంగా జరిగిపోయింది.

ఆడిందే ఆట.....

ఐదేళ్ల పాటు జడ్పీలో పాతుకుపోయిన వైసీపీ అనుకూల వర్గం జడ్పీలో వున్న పాత పదకధతులకు పూర్తిగా పాతర వేసింది. ఒక ముఖ్య అధికారి చాలా రోజులపాటు అన్ని విషయాలను శాసించారు. తనకు అనుకూలంగా ఉన్న వారిని అన్ని విధాలా సమర్థించి, మిగిలిన వారిని వేధించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయనపై ఎన్నికల సమయంలో కూడా పలు ఆరోపణలు వచ్చాయి. వైసీపీకి అనుకూలంగా లేని ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణలు వచ్చాయి. మరికొన్ని కీలక విభాగాల్లో ఉన్న అధికారులు కూడా పాత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు చెప్పినట్లే అన్నీ చేశారు. నిబంధనలు అతిక్రమించి ఫైళ్లను పరుగులు పెట్టించారు. జడ్పీ ఆదాయ వనరులను వైసీపీ నేతలకు అనుకూలం మార్చారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్ని జరిగినా ఏ విషయం బయటకు పొక్కకుండా చాలా జాగ్రత్తలు పడ్డారు. వైసీపీకి వ్యతిరేకంగా ఉండే పత్రికలకు సరైన సమాచారం కూడా ఇచ్చిన దాఖలాలు లేవు.



కదులుతున్న పీఠాలు

త్వరలో జరగనున్న సాధారణ బదిలీలలో జడ్పీలోని ముఖ్య పీఠాలు కదిలే అవకాశం ఉంది. త్వరలో పదవీ విరమణ పొందే అవకాశం ఉండటంతో ముఖ్య అధికారి వారి సొంత జిల్లాకు వెళ్తే బాగుంటుందన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆయనపై పార్టీ ముద్ర లేనప్పటికీ తనకు తాను ఈ ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో అధికారి బదిలీ కోసం కొందరు బలంగా పట్టుపడుతున్నారు. ఆయన వైసీపీకి పూర్తి అనుకూలంగా ఉండి, ఎన్నికల్లో ఆ పార్టీ కి మేలు జరిగే విధంగా పనిచేసినట్లు కొందరు ఇప్పటికే గెలిచిన ముఖ్యనేతల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా విభాగాల్లో ఉన్న మరి కొందరు అధికారులను కూడా జడ్పీ నుంచి పంపివేయాలని నేతల వద్ద ప్రతిపాదనలు పెట్టారు. ఈ మేరకు జాబితా ఒకటి తయారు చేసి నేతలకు అందజేసినట్లు సమాచారం. మొత్తం మీద జూలై మాసంలో జడ్పీలో భారీ మార్పులు, చేర్పులు వుండే అవకాశం ఉంది.



శ్రీత్రికోటేశ్వరస్వామికి పాలతో అభిషేకం..

వైభవంగా రుద్రాభిషేకం

ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ దేవాస్థానంలో శ్రీ త్రికోటేశ్వర స్వామికి శుక్రవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా జరిగింది. జేష్ఠ పూర్ణిమ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాలతో, విశేష ద్రవ్యాలతో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

- నరసరావుపేట

తాగునీరు.. కలుషితం

● వాంతులు, విరేచనాలతో 10 మంది దళితకాలనీ వాసులు
● ఇరువురిని జీజీహెచ్‌కి తరలింపు
● నాటి వైసీపీ తప్పిదాలే నేటి సమస్యలు



కాలనీవాసులు తాగింది కలుషితమైన ఈ బోరు నీటినే..

దాచేపల్లి, జూన్ 21: తాగునీరు కలుషితం కావడంతో ఆ నీరు తాగిన దళిత కాలనీవాసులు వాంతులు, విరేచనాలకు గురై ఆసుపత్రి పాలైన ఘటన శుక్రవారం పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామంలోని ఎస్సీకాలనీలో జరిగింది. ఎస్సీ కాలనీలో రెండు బోర్ల నుంచి కాలనీవాసులు తాగునీటికి, ఇతర అవసరాలకు నీటిని వాడుతుంటారు. గత నాలుగు రోజులుగా కాలనీలో వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామానికి చెందిన వినుకొండ కోటయ్య ఆరోగ్యపరిస్థితి విషమంగా వుండటంతో గుంటూరు తరలించారు. కాలనీలో పదో తరగతి చదువుతున్న శ్రీపతి మెర్సీ, 6వ తరగతి చదువుతున్న మీసాల మౌనిక, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించే పమ్మి లక్ష్మీ, వింజమూరి కమలమ్మ, వంగూరి నాగమ్మ, వినుకొండ రత్నబాబు, పేరుపోగు జగన్, వుల్లేరు లింగమ్మ, శ్రీపతి భాస్కరరావుతో పాటు దాచేపల్లిలోని అచ్చాలగడ్డలో నివశిస్తున్న యాదలపురం వెంకట నర్సమ్మ, కుమ్మరిబజారులో నివశిస్తున్న మరో ఇద్దరు వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు. డయేరియాకు గురై ఆసుపత్రిపాలైన వీరంతా పేదకుటుంబాలకు చెందిన వారే.



ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్న కేశానుపల్లి ఎస్సీ కాలనీవాసులు

ట్యాంక్‌లు శుభ్రం చేయకపోవడమే ప్రధాన కారణం

ఎస్సీ కాలనీలో వున్న బోర్ల నుంచి పైపులైన్ ద్వారా ట్యాంక్‌లకు నీటిని సరఫరా చేయిస్తున్నారు. ఈ ట్యాంక్‌లను సకాలంలో శుభ్రం చేయకపోవడం ప్రధాన కారణంగా కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఈ ట్యాంక్‌ల నుంచి వస్తున్న నీరు రంగు, రుచి మారి దుర్వాసన వెదజల్లుతుంది. అధికారులు తమ కాలనీపై దృష్టి సారించాలని, తమకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. గ్రామంలో డయేరియా వ్యాపించిందన్న సమాచారంతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఇంటింటికి తిరిగి రోగులను గుర్తించి వైద్యసేవలందిస్తున్నారు.



చికిత్స పొందుతున్న మీసాల మౌనిక, శ్రీపతి మెర్సీ, పమ్మి లక్ష్మీ

రాజధాని రైతులపై కేసులను ఉపసంహరించాలి

● అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య తీర్మానం

గుంటూరు, జూన్ 21(ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని రైతులపై ఉద్యమం సమయంలో పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించాలని అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య తీర్మానించింది. శుక్రవారం గుంటూరు నగరంలో సమాఖ్య సమావేశం మాదల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదించి ప్రభుత్వానికి పంపించారు. ఎన్‌డీఏ పాలిత కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి అనేక రాయితీలను సాధించాలని, అలానే పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేలా కార్యకలాపాలు చేపట్టాలని మరో తీర్మానం చేసింది. సాధ్యమైనంత త్వరగా ఉమ్మడి వ్యూహాత్మక సమావేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసి అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించాలని పేర్కొంది. అమరావతి రాజధాని ఉద్యమంలో అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను చిరస్మరణీయం. అప్పటి ప్రభుత్వం పెట్టిన నరకయాతనతో రైతులు, ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. దీనిని తీవ్రంగా ఖండిస్తూ ఇంకొక తీర్మానాన్ని ఆమోదించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు టీడీపీ పాలిత ఎన్‌డీఏ కూటమిని అభినందిస్తూ రాబోయే రోజుల్లో అమరావతి ప్రజానీకానికి మేలు చేకూర్చాలని తీర్మానం ఆమోదించింది. ఈ సమావేశంలో కమిటీ నాయకులు పాల్గొన్నారు.



అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య భేటీలో పాల్గొన్న నేతలు

సచివాలయ ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

● మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

గుంటూరు సిటీ, జూన్ 21: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చారని సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో శుక్రవారం తాడేపల్లిలో మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగులపై వారి మాతృశాఖ మాత్రమే అజమాయిషీ ఉండేలా చూడాలని కోరామని పేర్కొన్నారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పార్థ మధు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు తాతా వెంకట సాయి మణికంఠ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నవీన్, సంఘ ముఖ్య నాయకులు కోరేపు మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు

గడ్డి మందు తాగి కౌలురైతు ఆత్మహత్య



బ్రహ్మయ్య (పాత చిత్రం)

సత్తెనపల్లి రూరల్, జూన్ 21: అప్పుల బాధ తాళలేక కౌలు రైతు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అబ్బూరులో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ధూళిపాళ్ళ బ్రహ్మయ్య(45) పదిహేను సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తుంటాడు. ఎకరం సొంత పొలంతో పాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని నాలుగు ఎకరాల్లో మిర్చి, రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. ప్రతి ఏడాదితో పాటు ఈ ఏడాదితో కూడా పంటలు దెబ్బతినటంతో అప్పులు పేరుకు పోయాయి. సుమారు రూ.20 లక్షలు అప్పు కావటంతో అది తీర్చే మార్గం లేక పోవటం, అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి తేవటంతో మనస్థాపానికి గురై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తెల్లవారు జామున పొలం వెళ్ళిన కుటుంబ సభ్యులకు బ్రహ్మయ్య అపస్మారక స్థితిలో పడటం గమనించి హుటాహుటిన సత్తెనపల్లిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ బ్రహ్మయ్య మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటన పై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసుల్లో నిందితుడికి జైలు శిక్ష

నరసరావుపేట లీగల్, జూన్ 21: వేర్వేరు చోరీ కేసులు నిరూపణ అ వ్వటంతో నిందితుడు ప్రకాశం జిల్లా బల్లికురవకు చెందిన షేక్ నాగూర్ బాషాకు మూడు నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ప్రవలిక శుక్రవారం తీర్పు వెలువరించారు. కేసులు నమోదు చేసుకున్న మొదటి పట్టణ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రెండు కేసుల్లో నిందితుడిగా నిర్ధారించి రిమాండ్‌కు తరలించారు. విచారణలో నేరాలు రుజువవ్వటంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువడింది. ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ లక్ష్మీరామ్ నాయక్ నిర్వహించారు.

మునిసిపల్ డిప్యూటీ ఇంజనీర్ల సర్టిఫికెట్ల పరిశీలన

● 'ఆంధ్రజ్యోతి' కథనం తో అధికారుల్లో కదలిక

గుంటూరు సిటీ, జూన్ 21: పక్క రాష్ట్రాల సర్టిఫికెట్లతో అక్రమంగా ప్రమోషన్‌లు పొందిన మునిసిపల్ ఇంజనీర్లకు సెగ తగులుతుంది. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ఎడిషన్‌లో 'మునిసిపాలిటీల్లో శంకర్‌దాదా' శీర్షికతో ప్రచురితమైన కథనం సంచలనం సృష్టిస్తోంది. 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన మునిసిపల్ శాఖ రాష్ట్ర అధికారులు మొత్తం వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. తాజాగా అందరి విద్యార్హతల సర్టిఫికెట్‌లు పరిశీలించాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. పక్క రాష్ట్రాలకు చెందిన సర్టిఫికెట్లుతో ప్రమోషన్ పొందినవారి జాబితా తయారు చేయాలని సూచించినట్లు సమాచారం. తీగ లాగితే డొంక కదిలినట్లు 2008నుంచి మునిసిపాలిటీల్లో జరిగిన అన్ని ప్రమోషన్‌లపై విచారణ జరగనుండటంతో కొందరు ఇంజనీర్లు హడలిపోతున్నారు. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన కొందరు అధికారుల శైలిపై కూడా విచారణ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమోషన్‌లు ఇచ్చే సమయంలో ఉన్న అధికారుల మెడకు కూడా ఈ వ్యవహారం చుట్టుకునే అవకాశం కనిపిస్తోంది.

ఉన్నత విద్యామండలి వద్దన్నా...

వాస్తవానికి మునిసిపల్ ఇంజనీర్ల ప్రమోషన్ వ్యవహారంలో ఉన్నత విద్యా మండలి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. పక్క రాష్ట్రాల నుంచి పొందిన డిగ్రీ లు చెల్లుబాటు కావని స్పష్టంచేసింది. యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా వున్న యూనివర్సిటీల సర్టిఫికెట్‌లకు విలువలేదని చెప్పినప్పటికీ మునిసిపల్ ఉన్నతాధికారులు వాటిని పట్టించుకోలేదు. జోన్-3 ప్రమోషన్‌ల ప్రక్రియలో ఉన్నత విద్యా మండలి ఆదేశాలను పూర్తిగా పక్కనపెట్టేసి నచ్చినవారికి అందలాలు కట్టబెట్టారు.

పైరవీలు ప్రారంభం

'ఆంధ్రజ్యోతి'కథనంతో ఇబ్బంది వస్తుందని పసిగట్టిన కొందరు అధికారులు అప్పుడే పైరవీలు ప్రారంభించారు. అధికారపార్టీ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. బాధిత ఉద్యోగులు మాత్రం పక్క రాష్ట్రాల సర్టిఫికెట్లతో ప్రమోషన్‌లు పొందినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

యరపతినేనికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సన్మానం



గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును సన్మానిస్తున్న రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండేపల్లి రాంప్రసాద్‌రెడ్డి

పిడుగురాళ్ల, జూన్21: గురజాల శాసనసభ్యునిగా నాల్గవసారి ఎన్నికైన యరపతినేని శ్రీనివాసరావును శుక్రవారం సాయంత్రం గుంటూరులోని ఆయన కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కడప జిల్లా రాయచోటి శాసన సభ్యుడు, రాష్ట్ర రవాణాశాఖా మంత్రి మండేపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం యరపతినేని కార్యాలయంలో ఆయనను కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. టిక్కెట్ కేటాయింపులో యరపతినేని చొరవతోనే తనకు సీటు రావడం జరిగిందని ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి గుర్తుచేశారు. అనంతరం యరపతినేని శ్రీనివాసరావు కూడా మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సత్కరించారు.

గుర్తు తెలియని యువకుడి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చిలకలూరిపేట, జూన్ 21 పట్టణంలోని మునిసిపాలిటీ రోడ్డులో కోర్టుకు సమీపంలో ఒక చెట్టు కింద గుర్తుతెలియని వ్యక్తి అప స్మారక స్థితిలో పడి ఉండగా శుక్రవారం ఆ ప్రాంతంలోని కొందరు గుర్తించారు. వెంటనే వారు 108 అంబులెన్స్ వారికి ఈ విషయంపై సమాచారం అందించారు. అతడిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని వైద్యులు గుర్తించారు. అతడి వివరాలు తెలిసిన వారు చిలకలూరి పేట అర్బన్ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. అతడికి సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉండవచ్చునని భావి స్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.10 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	140, 149,160
చికెన్ విత్ స్కిన్	268.00
చికెన్ స్కిన్ లెస్	278.00

48,825 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, జూన్ 21(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 43,236 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 48,825 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డులో 12,490 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			తెల్లకాయలు	4000	12500
334	8000	17000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	15000	334	8500	18000
273	9500	16000	273	9500	16000
341	8500	16000	341	10000	17000
4884	13000	13000	4884	14000	18000
సూపర్ 10	--	--	**ఏసీ స్పెషల్ వెరైటీ**		
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			తేజ	9500	20000
తేజ	7500	20000	బ్యాడిగి	10000	15000
బ్యాడిగి	9000	15500	దేవనూరుడీలక్స్	11000	13000
దేవనూరుడీలక్స్	9000	15500	తెల్లకాయలు	5000	12000

యువతి దారుణహత్యకు కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుంది

● బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



బాపట్లరూరల్ జూన్ 21 : బాపట్ల జిల్లా ఈపూరుపాలెం పంచాయతీలో యువతీ దారుణ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే నరేంద్రవర్మ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి హోంమంత్రి వంగలపూడి అనిత ద్వారా రూ.10 లక్షల సహాయాన్ని అందజేయటం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 48 గంటలలో ఈఘటనకు కారకులైన వారిని పట్టుకునేందుకు పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని రామాపురం బీచ్‌లో నలుగురు యువకులు మృత్యువాత పడటం మరో దురదృష్టకర సంఘటన అన్నారు. కుటుంబ సభ్యులకు నరేంద్రవర్మ ప్రగాడ సానుభూతిని తెలిపారు. సముద్రతీరప్రాంతాలలో భద్రత ఏర్పాట్లు చేపట్టటంతోపాటు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ముందస్తుగా కాల్వల మరమ్మతులు చేపట్టాలి : కలెక్టర్



కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, జూన్ 21 : ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో పంట కాల్వలు ముందుగానే మరమ్మతులు చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జలవనరులు, పంటకాల్వలు, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు ప్రారంభమైన నేపధ్యంలో రైతులు సమాయత్తం అవుతున్నారన్నారు. వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయటానికి సిద్ధంగా ఉంచాలన్నారు. రైతు పొలంలోనే మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌లో 1,41,916 ఎకరాలలో పంటలసాగుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ మేరకు వ్యవసాయశాఖాధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 1,045 క్వింటాళ్ళ పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు ఆయా మండలాలలో సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లా పరిధిలోని పంట కాల్వలకు 154 మరమ్మతుపనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. వీటికి సుమారు 13.43 కోట్ల రూపాయల నిధులు కావాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అధికారికంగా మంజూరు కాగానే పనులు ప్రారంభించాలన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జేడీ వై.రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, జలవనరులశాఖ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, కృష్ణా, పశ్చిమ డెల్టా ఈఈ మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ ఏడీ జెన్నెమ్మ పాల్గొన్నారు.

నీట్‌లో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

బాపట్లటౌన్, జూన్ 21 : నీట్ పరీక్షలో అక్రమాలపై సమగ్రవిచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి.మనోజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సూర్యలంకరోడ్డు నుంచి పాతబస్టాండ్ వరకు ఎస్ఎఫ్ఐ నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థలచే విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను, మణికంఠ, శివమణి, ఆదిత్య, యశ్వంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలి : సీఐటీయూ

బాపట్ల,జూన్ 21 : స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ శుక్రవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో జిల్లాలోని వివిధ స్కీమ్‌లలో పనిచేస్తున్న వర్కర్లపై వేధింపులు లేకుండా చూడాలన్నారు. వర్కర్లను తొలగించాలనే ప్రయత్నాన్ని మానుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా స్కీమ్ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు కొనసాగిస్తారన్నారు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకొని వారిపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాలన్నారు.

జనాధారణ పొందిన కవులలో జంధ్యాల ప్రముఖులు : రావూరి

బాపట్ల, జూన్ 21 : తెలుగు కవులలో 20వ శతాబ్దంలో జనాదారణ పొందిన వారిలో జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రముఖులు అని సాహితిభారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. శుక్రవారం జంధ్యాల పాపయ్యశాస్త్రి 32వ వర్ధంతి సభలో సాహితిభారతి కోశాధికారి ఆదంషఫి, ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ ఆయన కలం పేరు కరుణశ్రీ అని, ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ, ఉమర్‌ఖయ్యాం వంటి రచనలు చేశారని, కుంతి కుమారి, పుష్పవిలాసం మొదలైన కవితా ఖండికలు బహుళ జనాదరణ పొందాయన్నారు. అనంతరం బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రచయతలు జంధ్యాల పాపయ్యశాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

CHANGE OF NAME & DATE OF BIRTH

I, (old name) **ABDUL KURSHUTHUNNISABIBI** Mother of No:16123238K, Rank: NK. Name: **ABDUL NAZEER,** resident of D.No.1-63, Nizampatnam village & Mandal, Bapatla Dt., Andhra Pradesh, PIN: 522314., have changed my name to **(new name) KURSHATUN NISABIBI** and her date of birth as 25-08-1952 to 25-03-1953 vide affidavit dt: 21/6/2024 sworn before Notary, Arepalli Madhusudhana Rao, Repalle, Bapatla District, AP



PUBLIC NOTICE

Public are hereby informed that Our Corporation has sanctioned a Term Loan of **Rs.125.00 Lakhs (Rupees One Hundred and Twenty Five Lakhs Only) M/s. Ramakrishna Sai Granites, a partnership firm, represented by its Managing Partners Sri P. Ramanjaneyulu,** unit located at Sy.No.709, Martur Village and Mandal, Bapatla District. The Corporation proposes to create equitable mortgage over the following properties. **Primary Security :** Freehold Interest in the unit land admeasuring Ac.0.60 Cents in Sy.No.709, Nagarajupalli Road, Martur Village and Mandal, Bapatla District and is **Bounded by : North** : 40 feet wide road, **South** : Land belongs to Sri Daggupati Sudhakar and others, **East** : Open land admeasuring Ac.0.40 Cents belongs to M/s.Ramakrishna Sai Granites, **West** : Land belongs to Smt.Dasari Vijayalakshmi (Unit land of M/s.Vedha Varshitha Granites), together with buildings constructed/and to be constructed thereon. **Collateral Security Item No.1 :** Freehold Interest in the industrial land admeasuring Ac.0.40 Cents in Sy.No.709, Nagarajupalli Road, Martur Village and Mandal, Bapatla District and is **Bounded by : North :** 40 feet road, **South :** Land belongs to Sri Daggupati Sudhakar and others, **East :** Land belongs to M/s.Lakshmi Ganapathi Granites, **West** : Property belongs to M/s. Ramakrishna Sai Granites represented by its Managing Partner Sri Patchava Ramanjaneyulu, together with buildings constructed/and to be constructed thereon. **Collateral Security Item No.2**:Freehold Interest in the residential house bearing old Door No.9-202 and New Door No.11-87 in site admeasuring 242.00 Sq.yards in Sy.No.578/A-C located at 11th Block, Near by Door No.11-210, Martur Village and mandal, Bapatla District and is **Bounded by : North** : House property of Sri Upputuri Anjaneyulu, **South** : Open site belongs to Sri Jampani Sambasiva Rao (House property belongs to Sri Jampani Sambasiva Rao), **East** : Road, **West** : Open site belongs to Sri Nathani Srinivasa Rao, together with buildings constructed/and to be constructed thereon. The above primary security and collateral security Item No.1 properties belongs to **M/s. Ramakrishna Sai Granites, a partnership firm, represented by its Managing Partner Sri P. Ramanjaneyulu** and collateral security Item No.2 property belongs to **Sri P. Ramanjaneyulu, S/o Sri P.Koteswara Rao,** resident of Martur Village and Mandal, Bapatla District and they are now offering the above properties as primary and collateral securities and they acquired title through **Original registered sale deed document No.4125/2012 (primary security); original registered sale deed document No.3164/2024 (collateral security Item No.1); Original registered gift deed document No. 2426/2020 (collateral security Item No.2).** They are now depositing the said documents with its link document through registered memorandum of deposit of title deed by creating charge in favour of the Corporation in consideration of aforesaid Term Loan of **Rs.125.00 Lakhs (Rupees One Hundred and Twenty Five Lakhs Only)** sanctioned to **M/s. Ramakrishna Sai Granites, a partnership firm, represented by its Managing Partners Sri P. Ramanjaneyulu,** unit located at Sy.No.709, Martur Village and Mandal, Bapatla District for expansion of the unit. If there are any objections for the above mortgage, the same shall be inform to the undersigned along with necessary documentary evidence within seven days from the date of issuance of this public notice. If no objections are received, further action will be taken concluding the at the property is free from all claims/objections from the public.

Date : 21.06.2024 **Branch Manager, A.P.State Financial Corporation**
Place : Ongole **37-1-406(4), 2nd Lane, Bhagyanagar, Ongole-523001**

యోగాతో ఆరోగ్యం పదిలం : డీఆర్వో



జ్యోతిప్రజ్వలన చేసి యోగా దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న డీఆర్వో సత్తిబాబు

బాపట్ల, జూన్ 21 : యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు తెలిపారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని డీఆర్వో ప్రారంభించి అక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడారు. యోగాతో రోగాలు నయమౌతాయని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవాణాఅధికారి సురేష్, జిల్లా అటవీశాఖాధికారి భీమయ్య, డీఐపీఆర్వో సహాయసంచాలకులు కె.సుభాషిణి, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారిణి జె.రాజాదేబోరా, ఉద్యానవనశాఖ ఏడీ జెన్నెమ్మ, ఆయుష్‌శాఖ వైద్యాధికారి డాక్టర్ బాలప్రభావతి, అధికారులు పాల్గొన్నారు.

● పట్టణ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణ పాల్గొని విద్యార్థులతో కలిసి సూర్యనమస్కారాలు, యోగాసనాలు వేశారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్, వెదుళ్ళపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలలో డీఈవోతోపాటు సమగ్రశిక్షాభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎంవీ సుధాకర్, ఉపవిద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఎఎస్‌వో సంజయ్, జిల్లా యోగా నోడల్ ఆఫీసర్ డాక్టర్ బిళ్ళా మోజెస్, ఎంవీ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● పట్టణంలోని వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవాసమితి కార్యదర్శి అమీరపునటరాజన్, డాక్టర్ కె.శ్రీనివాసులు, డాక్టర్ డివి.సాయిరాంకుమార్, డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ ఎజె.సువర్ణలత, డాక్టర్ ఎం.సంధ్య, డాక్టర్ పి.మోహనరావు పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ ఎన్టీఆర్ ఆహారవిజ్ఞాన సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ ఎం.మాధవ, డాక్టర్ కె.వి.ఎస్.రామిరెడ్డి, డాక్టర్ కె.కృపావతి, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆహారవిజ్ఞాన సాంకేతిక కళాశాలలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ విమల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

● పట్టణంలోని ఏకోహౌస్‌లో యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కళ్ళం హరినాధరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో యోగా చేయించారు. వీరిలో ప్రతిభ కనబరిచిన వారికి కేశవరావు, ఏకోహౌస్ సిబ్బంది బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సిద్దార్ధ మహరాజు, కత్తి శ్రీనివాసరావు, అల్లాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.రఘురాం, పీడీలు అన్వర్ పాషా, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వై.పిచ్చిరెడ్డి పాల్గొని యోగా గురించి వివరించారు. కార్యక్రమంలో సుబ్బారావు, ప్రమీల, జోయి బాబు, తమాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● యోగాతో మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చునని రామకృష్ణ విద్యామిషన్ సభ్యురాలు మానం మల్లేశ్వరి తెలిపారు. బాపట్ల ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు. యోగా దినోత్సవంపై సీడీపీవో బి.శైలజ అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో లక్ష్మీపార్వతి, సూపర్‌వైజర్‌లు అరుణ, జ్యోతి, త్రివేణి, కుమారి, మల్లేశ్వరి, శేషుకుమారి, పురుషోత్తం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● బాపట్ల టౌన్, జూన్ 21 : యోగాతో మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని పెంపొందించుకోవచ్చునని బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఈజీకే మూర్తి అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని బాపట్ల ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఒక గంట యోగా సాధన చేస్తే ఉల్లాసంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. హర్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ట్రైనర్ మానం మల్లేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి యోగా సాధన చేయటం వలన ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని అన్నారు. అనంతరం కళాశాలలోని విద్యార్థులతో యోగాసాధన చేయించారు. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు డి.రామ్మోహనరావు, గెల్లి దిలీప్‌కుమార్, కరస్పాండెంట్ అండ్ జాయింట్ సెక్రటరి కొమ్మినేని హరిపద్మప్రసాద్, ట్రెజరర్ తాళ్ళూరి రామకృష్ణ పాల్గొన్నారు.

● బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.ఆంజనేయులు మాట్లాడుతూ యోగా సాధన వలన ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ తెనాలి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జె.మహేష్, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ ఆంజనేయ ప్రసాద్, మున్సిపల్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు కత్తి శ్రీనివాసరావు, నెహ్రూ యువకేంద్రం వలంటీర్ త్రినేత్రరెడ్డి, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

● మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగాసాధన శరీరంలోని రుగ్మతలను దూరం చేస్తుందని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పరుచుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు హరిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణకుమారి, జి.కళ్యాణి, ఎన్‌సీసీ ఆఫీసర్ శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

● బాపట్లరూరల్, జూన్ 21 : ప్రతి విద్యార్థికి యోగా ఎంతో అవసరమని ఆరోగ్యాన్ని కాపాడేందుకు యోగా మెరుగైన సాధనమని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరి మానం నాగేశ్వరరావు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.నజీర్‌తో కలిసి విద్యార్థులతోపాటు యోగాసనాలను వేశారు. ఈ కార్యక్రమంలో కాలేజి డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ డి.నిరంజన్‌బాబు, రామచంద్ర మిషన్ బాపట్ల సెంటర్ కోఆర్డినేటర్ మానం మల్లేశ్వరి, కేర్ యోగా నేచరోపతి మెడికల్ కళాశాల ప్రతినిధి డాక్టర్ మహిత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

● కర్లపాలెం, జూన్ 21 : కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌లో శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉపాధ్యాయులు, యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ యోగాసనాలు, సూర్యనమస్కారాలు చేశారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రబాబు, డైరెక్టర్ చాందిని, జ్యోతి, అకడమిక్ ఇన్‌చార్జి లక్ష్మీప్రసన్నలు యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, ఉపాధ్యాయులు గోపిరాజు, రామలక్ష్మి, రఫీ, సుమలత, అనిత, నెహ, స్వప్న, మేరీస్పందన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● రేపల్లె, జూన్ 21 : యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుం దని యోగా గురువు వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువు జగన్మోహన్‌రావు, వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డీసీ రవిచంద్రకుమార్, బుజ్జిబాబు, వి.కోటేశ్వరరావు, సంపూర్ణరావు, సురేష్‌కుమార్, నిరంజన్‌రావు పాల్గొన్నారు.



ఆర్‌సీ కళాశాలలో విద్యార్థులకు యోగాసనాలు నేర్పిస్తున్న యోగా గురువు, ఉపాధ్యాయులు

● విద్యార్థులు యోగా చేయటంపై మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చని యోగా ట్రైనర్ వరప్రసాద్‌రావు అన్నారు. రేపల్లె క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్నేషనల్ నేచురోపతి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు యోగాపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటేశ్వరరావు, ఎస్.నీరజ, జాని, డి.లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● చుండూరు, జూన్ 21 : విద్యార్థి దశలోనే యోగా ప్రక్రియను తప్పని సరిగా నేర్చుకోవాలని యోగా గురువు మేడూరు భాస్కర్ తెలిపారు. యడ్లపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు యోగా ఆవశ్యకతను వివరించి యోగాసనాలు వేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వేమూరు, జూన్ 21 : విద్యార్థి దశ నుండి యోగా శిక్షణ పొందితే బహుళ ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వ ఆయుష్ విభాగం వైద్యాధికారి శిరీష అన్నారు. ప్రభుత్వ ఆయుష్ విభాగం కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం బాపట్ల జిల్లా జోన్ 3 విభాగంలోని జంపని క్రాప ఆయుష్ వైద్యశాలకు చెందిన అధికారులు జంపని హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ సుధ, యోగా గురువు ఎస్వీఎస్, ప్రధానోపాధ్యాయులు నరసింహా స్వామి, ఆయుష్ విభాగం సిబ్బంది విజితేంద్ర పద్మశ్రీ వరలక్ష్మీ ప్రసాదరావు, ఎంపీడీవో శేషగిరిరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. చావలి, అబ్బనగూడవల్లి గ్రామాల్లో ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు రైతులకు ఉపాధి కూలీలకు యోగపై అవగాహన కలిగించారు.



జంపని హైస్కూల్లో విద్యార్థులకు యోగా ప్రయోజనాన్ని వివరిస్తున్న డాక్టర్ శిరీష

హాస్టల్‌లో నుంచి పారిపోయేందుకు యత్నం..

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

హయత్‌నగర్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో ఉండి చదువుకోవడం ఇష్టం లేక కళాశాల నుంచి విద్యార్థి పారిపోయే క్రమంలో విద్యుదాఘాతానికి గురై రెండు రోజుల క్రితం మరణించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్లకు చెందిన కర్రీ విజయ్‌కుమార్ ఆయన సతీమణి కర్రీ చాముండేశ్వరీ కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ వెస్ట్ మారెడుపల్లిలో నివాసం ఉంటున్నారు. బంగారం వ్యాపారం చేసే వీరికి కర్రీ గిరీష్ అరావత్ (16) అనే కుమారుడు ఉన్నాడు. ఇంటర్ మీడియట్ కోర్సును చేసేందుకు కొహెడాలోని ఒక రెసిడెన్సియల్ కళాశాలలో పది రోజుల క్రితం ఎంపీసీ కోర్సులో చేర్పించారు. అయితే గిరీష్ అరావత్‌కు హాస్టల్‌లో ఉండి చదువుకోవడం ఇష్టంలేక తరుచూ తల్లికి ఫోన్ చేసి రమ్మనేవాడు. ఇదిలా ఉండగా గిరీష్ అరావత్ బుధవారం రాత్రి అందరూ నిద్రిస్తుండగా లేచి గోడ దూకి పారిపోవాలని హాస్టల్ గది నుంచి బయటకు వచ్చి గోడ ఎక్కగా పైన ఐదు ఫీట్ల ఎత్తులోనే విద్యుత్ వైర్లు ఉన్నాయి. రాత్రి కావడం వల్ల అవికనిపించలేదు. వెంటనే షాకు తగిలి గిరీష్ అరావత్ కుడి వైపు చెట్ల పొదల్లో పడ్డాడు. గురువారం ఉదయం గిరీష్ అరావత్ కనిపించకపోవడంతో కళాశాల యాజమాన్యం హయత్‌నగర్ పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం కళాశాల యాజయాన్యం స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ట్రాన్స్‌పార్మర్ గోడ వైపు నుంచి వెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాల్లో కనిపించింది. వెంటనే కళాశాల సిబ్బంది, విద్యార్థులు గోడకు కుడివైపున చెట్ల పొదల్లో చూడగా గిరీష్ అరావత్ చనిపోయి పడి ఉన్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కర్లపాలెం, జూన్ 21 : మండలంలోని కర్లపాలెం, గణపవరంలోని ఫీడర్‌లలో విద్యుత్ లైన్‌ల మరమ్మతులు చేస్తున్నందు వల్ల శనివారం మధ్యాహ్నం 2 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏఈ మల్లెలకుమార్ తెలిపారు.

● భట్టిప్రోలు, జూన్ 21 : మండలంలోని పెదపులివర్రు సబ్‌స్టేష న్ పరిధిలో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా పెదపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలోని పెదపులివర్రు, గుత్తావారిపాలెం, గొరిగపూడి, ఓలేరు, దాసరిపాలెం, కోళ్ళపాలెం తదితర గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని ఏడుకొండలు తెలిపారు.

శ్రీ రాముడికి ఘనంగా పుష్పయాగం



శ్రీరామయ్యస్వామికి పుష్పయాగం నిర్వహించిన అర్చకులు

పిట్టలవానిపాలెం, జూన్ 21 : పిట్టలవానిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామస్వామి ఆలయంలో యాజ్ఞికస్వామి శ్రీరామకుమార్, అనంత చక్రవర్తి, ఆలయ అర్చకస్వామి, బృందావనం గోపిచంద్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరామయ్య స్వామి వారి జేష్టాభిషేక పూర్వక పుష్పయాగం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు 108 కలశాలతో వివిధ రకాల సుగంధద్రవ్యాలతో, వివిధ రకాల నదిజలాలతో, రకరకాల పుష్పాలతో స్వామివారికి పుష్పయాగ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తీర్ధప్రసాదాలను స్వీకరించారు

దూప, దీప నైవేద్య పథకం పెంపుపై అర్చకుల హర్షం

పిట్టలవానిపాలెం, జూన్ 21 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రదేవదాయశాఖా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆనం రామనారాయణరెడ్డికి బాపట్లజిల్లా అర్చకసేవాసంఘం ప్రధాన కార్యదర్శి బృందావనం గోపిచంద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల శ్రేయస్సును, చిన్న దేవాలయాల మనుగడ కోసం ఆలయాలను దృష్టిలో ఉంచుకొని అర్చకులకు దూప, దీప నైవేద్య పథకం మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.10వేలకు పెంచుతూ తొలిసంతకం చేయటం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సేవా సంఘం సభ్యులు సత్యంబాబు, పరసరం రమేష్, భార్గవ, శ్రీనుబాబు, దత్తాత్రేయశర్మ, అనంత చక్రవర్తి తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బాపట్లరూరల్, జూన్ 21 : బాపట్ల ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్రవర్మ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం బాపట్ల మండలం కొండుభొట్లవారిపాలెం ఎలిమెంటరీ స్కూల్‌లో విద్యార్థులకు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొండలు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు ఉమ్మారెడ్డి వెంకటేష్, జనసేన పార్టీ శ్యాంబాబు, వాసు, జి.వెంకటేష్, టీడీపీ నాయకులు నక్కా రోశయ్య, మార్పు ఆనందరావు, పసుమర్తి చైతన్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227
99854 02292

వైద్యుడి వేధింపులపై విచారణ జరపాలి : మైనేని



వైద్యురాలు కావ్యతో మాట్లాడుతున్న టీడీపీ నేత మురళీకృష్ణ

కొల్లూరు, జూన్ 21 : సిబ్బందిపై వైద్యుని వేధింపులపై విచారణ కోసం డీఎంహెచ్‌వో వస్తున్నారని టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎదురు చూశారు. గంటలు గడుస్తున్నా రాకపోవడంతో స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిని కలిసి డీఎంహెచ్‌వో రాకపై వివరణ కోరగా ఆమె వస్తున్నట్లు తమకు సమాచారం లేదని వైద్యురాలు మండల టీడీపీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణకు తెలిపింది. తమకు 10 గంటలకు విచారణ కోసం వస్తున్నట్లు చెప్పారన్నారు. 10 గంటల నుంచి 1 గంట వరకు ఆమె రాక కోసం ఎదురు చూస్తున్నామని వెంటనే డీఎంహెచ్‌వోతో మాట్లాడి విషయం తెలియజేయాలని కోరడంతో వైద్యురాలు డీఎంహెచ్‌వోకు ఫోన్ ద్వారా టీడీపీ నాయకులు వేచి చూస్తున్నట్లు తెలిపారు. తాను అక్కడకు వస్తున్నట్లు ఎవరికీ చెప్పలేదని వైద్యురాలికి తెలిపారు. ఈ విషయం టీడీపీ నేతకు తెలియజేయగా ఆమె రాకపోతే వచ్చే వరకు పార్టీ శ్రేణులతో ఇక్కడే నిరాహార దీక్షకు దిగుతానని ఆయన హెచ్చరించారు. దీంతో వైద్యురాలు మళ్లీ డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి టీడీపీ నాయకులు నిరాహార దీక్షకు దిగుతామని అంటున్నారని చెప్పగా, ఇప్పుడు వీలు కాదని, ఎప్పుడు విచారణకు వచ్చేది కొద్ది సమయంలో చెబుతానని బదులిచ్చారు. ఎంత సేపటికి ఆమె నుంచి స్పందన లేకపోవడంతో మురళీకృష్ణ జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేయగా డీఎంహెచ్‌వో ఆయనకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇందుకు ఆయన ఒప్పుకోకపోగా తీవ్రంగా స్పందించి ప్రభుత్వ వైద్య కేంద్రంలో బహిరంగంగా మద్యం సేవించి సిబ్బందిపై లైంగిక వేధింపులు, అశ్లీల దృశ్యాలు చిత్రీకరించడం, అసభ్యకర సందేశాలు పంపడం, బెదిరింపులకు పాల్పడటం వంటి తీవ్ర ఆరోపణలతో ఉద్యోగులు ఫిర్యాదు చేసి నాలుగు నెలలు కావస్తున్నా ఇంత వరకు ఎందుకు పట్టించుకోలేదంటూ ప్రశ్నించారు. ఆయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు బాధితులతో సహా ముఖ్యమంత్రి వద్దకు వెళతామని హెచ్చరించడంతో పాటు విచారణ నిర్వహించేందుకు ఎప్పుడు వచ్చేది స్పష్టం చేయాలని, విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని టీడీపీ నేత తేల్చి చెప్పారు. ఫోన్‌లో ఆయనతో తొలుత వాదనకు దిగిన జిల్లా వైద్యాధికారి టీడీపీ నేత చేసిన ఘాటు హెచ్చరికలతో సోమ, మంగళవారాల్లో తానే స్వయంగా అక్కడకు వచ్చి విచారణ నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆయన వైద్య కేంద్రం నుంచి అనుచరులతో నిష్క్రమించారు. ఆయన వెంట జనసేన మండల అధ్యక్షుడు చలమయ్య, టీడీపీ కార్యకర్తలు గద్దె నాగేశ్వరరావు, వెంకటేష్, శ్రీరాములు, యడ్ల శ్రీను, కుర్రా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వెల్లటూరు హైస్కూలులో మూడు డిజిటల్ స్క్రీన్లు ధ్వంసం



ధ్వంసమైన డిజిటల్ స్క్రీన్‌లు

భట్టిప్రోలు, జూన్ 21 : మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూలులోని డిజిటల్ క్లాస్ రూంలలో గల మూడు డిజిటల్ స్క్రీన్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్లటూరు హైస్కూలులోని 11 తరగతి గదులకు 11 డిజిటల్ స్క్రీన్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. గురువారం సాయంత్రం విధులు ముగించుకుని తరగతి గదులకు తాళాలు వేసి వెళ్ళిపోయిన హెచ్ఎం అరుణకుమారి శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూసే సరికి గేటు తాళాలు పగులకొట్టి ఉండడంతో పైకి వెళ్ళి చూడగా మూడు గదులలోని మూడు డిజిటల్ స్క్రీన్లు పగులకొట్టి ఉండడాన్ని గమనించి సదరు విషయాన్ని పోలీసులకు సమాచారం తెలియజేశారు. హెచ్ఎం అరుణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల వరకు పాఠశాలలో వాచ్‌మన్‌గా పని చేసిన వ్యక్తిని తొలగించడంతో అతను నన్ను ఎలా తొలగిస్తారో చూస్తానంటూ హెచ్ఎం అరుణకుమారిని బెదిరించడం గమనార్హం. తమ పాఠశాలకు నైట్‌వాచ్‌మన్‌ను నియమించాలని బాపట్ల జిల్లా ఉపవిద్యాశాఖాధికారికి హెచ్ఎం అరుణకుమారి వినతిపత్రాన్ని అందజేశారు. ఘటనా స్థలాన్ని ఎంఈఓలు ఎన్.దేవరాజ్, పి.లాజరు, కార్యదర్శి, వీఆర్‌ఓలు, టీడీపీ నాయకులు మోటూరు పుణ్యశ్రీనివాసరావు, వాకా వెంకటనారాయణ పరిశీలించారు.

ఉపాధి వేతనాలు వెంటనే విడుదల చేయాలి

చుండూరు, జూన్ 21 : బకాయి పడిన ఉపాధి కూలీలకు చెందిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.అగస్టీన్ డిమాండ్ చేశారు. శుక్రవారం చినపరిమి, ఆలపాడు, చుండూరు గ్రామాల్లోని ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో పర్యటించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు గత ఆరు నెలల కాలం నుండి వేతనాలు అందడం లేదని, రెండు పూటలా మస్టర్ విధానం వలన కిలో మీటర్ల కొద్ది నడిచి రావాల్సి వస్తుందని, ఇది కూలీలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. కూలీల ఆర్థిక బాధలను గుర్తించి వెంటనే బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దుక్కులు ప్రారంభించిన రైతులు



దుక్కులు ప్రారంభించిన రైతులు

వేమూరు, జూన్ 21 : ఏరువాక పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని రైతులు ఆలయాలలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల చుట్టూ నాగలి కట్టిన ఎడ్లను ప్రదక్షణం చేయించారు. తమ భూముల్లో దుక్కులు దున్నడం ప్రారంభించారు. విశేషంగా పెరవలి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక ఏరువాక పూర్ణిమ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఏడాది సుభిక్షంగా పంటలు పండాలని సంకల్పం చేసిన అర్చకులు మూలవిరాట్ స్వరూపానికి పంచామృత అభిషేకం చేశారు. శివాలయాలలో అభిషేకాలు, గణపతి ఆలయాలలో పూజలు జరిపించారు. కుచ్చెళ్ళపాడు రామాలయంలో పూజలు జరిపారు.

వైభవంగా శ్రీరామలింగేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం

బాపట్ల, జూన్ 21 : పట్టణంలోని ఎస్ఎస్‌పీ అగ్రహారంలో ఉన్న శ్రీగంగా పర్వతవర్ధినీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ గంగాపర్వతవర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విశేష అభిషేకాలు చేశారు. అనంతరం నందివాహనంపై ఊరేగింపు జరిపారు. కార్యక్రమాలు నాదెండ్ల విశ్వేశ్వర గురుకుల్ యాజ్ఞీకంలో ఆలయ అర్చకులు కొల్లిపర ప్రసాదస్వామి, గూడూరు చిట్టిబాబు, సాయివెంకట్,పంగులూరి కౌండిన్య, భీమవరపు సురేష్, ఆలయధర్మకర్త ఆదూరి హరినారాయణ, నెమలికంటి హనుమంతరావు తదితరులు పాల్గొని నిర్వహించారు.

శ్రీ మహర్షి ఆశ్రమ గోశాలలో మహాలక్ష్మీ యాగం

బాపట్ల,జూన్ 21 : మండలంలోని శ్రీ మహర్షి ఆశ్రమ గోశాలలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని నవనాగసహిత మానసాదేవికి హరిద్రకుంకుమార్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసూక్తవిధానంతో మహాలక్ష్మీ యాగం, అన్నప్రసాద వితరణ జరిగింది. పండితులు బి.బాబునాగేంద్ర, సురేంద్రచౌదరి, రాఘవేంద్రచౌదరి, శ్రీనివాసరావు, జ్యోతి, సరితాదేవి, భాగ్యలక్ష్మి, శ్యామలాదేవి, పసుపులేటి శ్రీనివాసరావు, కాపూరి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో హోటల్ దగ్ధం

పిట్టలవానిపాలెం,జూన్ 21 : మండలంలోని ఖాజీపాలెం ఎస్ఆర్ కూడలి దగ్గరలో గల కోప్పోలు నాగరాజు నిర్వహిస్తున్న పూరిపాకలోని హోటల్ శుక్రవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. పూర్తివివరాలు తెలియరాలేదు. ఈసంఘటనపై బాధితుడు జరిగిన నష్టంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుగుపొరుగువారి వచ్చి మంటలను ఆర్పివేస్తున్నట్లు స్థానికులు తెలియజేశారు.

రామాపురం బీచ్ ఘటనపై మంత్రి రవికుమార్ ఆరా

చీరాల, జూన్21: రామాపురంలో నలుగురు యువకులు గల్లంతై మృతి చెందిన సంఘటనపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడారు. ఇద్దరు మృతదేహాలు లభ్యమయ్యాయని, మరో ఇద్దరు కోసం గాలిస్తున్నట్లు అధికారులు వివరించారు. అవసరమైతే అదనపు సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను రవికుమార్ ఆదేశించారు. చీరాల సమీపంలోని బీచ్‌ల వద్ద ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని మంత్రి రవికుమార్ సూచించారు.



గొట్టిపాటి రవికుమార్ అను నేను...

ఎమ్మెల్యే గా ఐదో సారి ప్రమాణం చేసిన రవికుమార్

అద్దంకి, జూన్21: అద్దంకి ఎమ్మెల్యేగా ఎన్నికైన గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ప్రమాణం చేశారు. మార్టూరు నియోజకవర్గంలో 2004లో విజయం సాధించిన గొట్టిపాటి రవికుమార్ అనంతరం 2009 నుంచి వరుసగా 4 సార్లు విజయం సాధించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గతంలో ఎవరికి రాని విధంగా సుమారు 25 వేల మెజార్టీ సాధించిన రవికుమార్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కింది. శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గా ప్రమాణం చేసిన గొట్టిపాటి రవికుమార్ ప్రొటెం స్పీకర్ స్థానం లో ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న రవికుమార్

అసెంబ్లీలో ఏలూరి ప్రమాణ స్వీకారం



ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న ఏలూరి

పర్చూరు, జూన్ 21: పర్చూరు శాసన సభ్యునిగా శుక్రవారం ఏలూరి సాంబశివరావు శాసనసభలో ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరి సాంబశివరావు అనే నేను పర్చూరు శాసన సభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. తరువాత సీఎం చంద్రబాబును కలిసి అభివాదం తెలిపారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు ఏలూరిని ఆప్యాయంగా పలుకరించారు.

నేడు బాధ్యతలు చేపట్టనున్న గొట్టిపాటి



అద్దంకి, జూన్ 21: వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గం నుంచి తొలిసారిగా మంత్రి పదవి పొందారు. శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు విద్యుత్ శాఖమంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. రవికుమార్ 2004లో మార్టూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. మార్టూరు నియోజకవర్గం రద్దు కావటంతో 2009 ఎన్నికల నుంచి వరుసగా అద్దంకి నియోజకవర్గం నుంచి పోటీ చేసి 4 సార్లు విజయం సాధించారు. ఇప్పటికి 5 సార్లు విజయం సాధించగా ఒక సారి పోటీ చేసిన వారెవరూ గొట్టిపాటిపై రెండవ సారి పోటీ చేయకపోవటం విశేషం. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు చిన్నా పెద్ద తేడా లేకుండా ఎవరి ఇంట్లో ఏ చిన్న కార్యక్రమం జరిగినా హాజరవుతూ అందరి వాడిగా ప్రత్యేక స్థానం పొందారు. దీంతో పార్టీలతో పని లేకుండా గొట్టిపాటికి సొంత కేడర్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ఏ పార్టీ నుంచి పోటీ చేసినా రవికుమార్ వరుసగా విజయం సాధిస్తున్నారు. 1955 లో అద్దంకి నియోజకవర్గం ఏర్పడగా పలువురు ప్రాతినిధ్యం వహించినప్పటికి ఇంత వరకు ఏ ఒక్కరికి కూడా మంత్రి వర్గంలో స్థానం దక్కలేదు. గొట్టిపాటి రవికుమార్ వరుస విజయాలు సాధించటంతో పాటు అద్దంకి నియోజకవర్గం నుంచి తొలిసారి మంత్రి వర్గంలో స్థానం పొందారు. శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు విద్యుత్‌శాఖమంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు తీసుకోనున్నారు.

ద్రోణాదులలో ఏరువాక సందడి

మార్టూరు, జూన్ 21: ఏరువాక పౌర్ణమి సందడి మండలంలోని ద్రోణాదుల గ్రామంలో శుక్రవారం రాత్రి కనిపించింది. గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన రైతులు దాదాపు 20 కు పైగా ట్రాక్టర్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పూసపాడు నుంచి తెప్పించిన ప్రత్యేక బ్యాండు మేళాలతో ఊరేగింపుగా ఒకదానివెంట మరో ట్రాక్టరు తిరుగుతూ గ్రామంలో సందడి చేశారు. వారి ట్రాక్టర్లకు తెలుగుదేశం పార్టీ జెండాలను కట్టి ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధులలో తిరిగారు. అనంతరం గ్రామంలోని శివాలయం చుట్టూ ట్రాక్టర్లతో ప్రదక్షిణలు చేసి ఈ ఏడాది పంటలు సక్రమంగా పండాలని స్వామి వారిని వేడుకున్నారు. తరువాత దేవాలయంలో రైతులు పూజలు చేశారు. అనంతరం కొంతమంది రైతులు ట్రాక్టర్లతో పొలాలకు వెళ్లి ప్రారంభసూచికంగా సాగు పనులను చేపట్టారు.

కల్వర్టును నిర్మించారు ... రోడ్డు వేయడం మరిచారు

- వాహనదారుల అవస్థలు

అడుసుమల్లి(పర్చూరు), జూన్ 21: పర్చూరు - గుంటూరు ఆర్అండ్‌బీ రోడ్డులోని అడుసుమల్లి వద్ద లక్షల రూపాయల నిధులు వెచ్చించి కల్వర్టు నిర్మాణం చేసిన అధికారులు రోడ్డును ఏర్పాటు చేయక పోవటంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అడుసుమల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో నేల చప్టా స్థానంతో కల్వర్టును ఏర్పాటు చేశారు. అయితే రోడ్డు నిర్మాణం వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దీంతో రోడ్డు సక్రమంగా లేక గుంతలమయం కావటంతో వాహన దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

రాత్రి సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని వాహనదారులు వాపోతున్నారు. కొద్దిపాటి వర్షం పడినా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక పక్క అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు మరో పక్క గుంతలు కావటంతో వర్షాకాలంలో పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని ప్రజలు అంటున్నారు. పర్చూరు, చీరాల, చిలకలూరిపేట, ఇంకొల్లు తదితర ప్రాంతాల నుంచి పర్చూరు కూడలిగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈమార్గం ద్వారా రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న రోడ్డులో పరిస్థితి ఇలా ఉన్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు నిర్మాణాన్ని అభివృద్ధి చేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




గుంతలతో అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి









ఓటమి ఎరుగని ధీరుడు
గొట్టిపాటికి అభినందనలు



పెదనాన్న దివంగత మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి హనుమంతరావు గారి
ఆశయసాధనతో మార్టూరు నుండి రాజకీయ రంగప్రవేశం చేసి...
అద్దంకి నియోజకవర్గాన్ని సొంత అడ్డాగా మార్చుకొని
వరుస విజయాలతో విజయఢంకా మోగిస్తూ
ఓటమి ఎరుగని ధీరుడుగా నిలిచి...
అందరివాడుగా ప్రత్యేక గుర్తింపు పొంది...
అద్దంకి చరిత్రలో మొట్టమొదటిసారి మంత్రి పదవి పొంది
నేడు విద్యుత్ శాఖామాత్యులుగా బాధ్యతలు చేపడుతున్న
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి శుభాభినందనలు...
భవిష్యత్‌లో మరెన్నో పదవులు అధిరోహించాలని
మనసారా కోరుకుంటూ...


నాగినేని రామకృష్ణ
టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు


కరి పరమేష్
క్లస్టర్ ఇన్‌చార్జి-6
అద్దంకి


మానం
మురళీమోహన్‌దాస్
క్లస్టర్ ఇన్‌చార్జి, చినకొత్తపల్లి


పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి
మండల తెలుగుదేశం పార్టీ
మాజీ అధ్యక్షులు, శంఖవరప్పాడు


చాగంటి రాజేంద్రప్రసాద్
సొసైటీ మాజీ అధ్యక్షులు
ధర్మవరం


కఠారి నాగేశ్వరరావు
మండల తెలుగుదేశం పార్టీ
అధ్యక్షులు, కలవకూరు


జొన్నలగడ్డ గోపి
టీడీపీ మండల తెలుగు యువత
అధ్యక్షులు, ధేనువుకొండ


మాలాది
కోటేశ్వరమ్మ నటరాజ్
ఎంపీటీసీ, జార్లపాలెం


బండారు రాఘవ
బీసీ సెల్ అధ్యక్షులు
చినకొత్తపల్లి


మాదాల శ్రీనివాసరావు
టీడీపీ నాయకులు,
వెంపరాల


గాలం శ్రీనివాసరావు
సర్పంచ్
కుంకుబాడు


అడుసుమల్లి
భారతీ శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్
తిమ్మాయపాలెం


పెంట్యాల
రామాంజనేయులు
తెలుగు యువత
నాగులపాడు


గుర్రం నాగరాజు
బీసీ సెల్ నాయకులు
గుర్రంవారిపాలెం


సర్రా వీరయ్య
టీడీపీ గ్రామ నాయకులు
మోదేపల్లి


రాయుడు నరేంద్ర
టీడీపీ నాయకులు
చక్రాయపాలెం


వేములపాటి
రాజశేఖరరెడ్డి
మాజీ సర్పంచ్
రామాయపాలెం


కోండ్రు
వీరాంజనేయులు
(పంతులు)
ఎస్సీ సెల్ నాయకులు,
శంఖవరప్పాడు

అధైర్య పడొద్దు ... అండగా ఉంటాం

- సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు
- హోంమంత్రి అనిత వెల్లడి
- తక్షణ సాయంగా రూ.10లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 21 : 'జరిగిన సంఘటన బాధాకరం. పూడ్చలేనిది. ఘనటపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. హోంమంత్రి వంగలపూడి అనితను పంపారు. పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భయపడొద్దు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని' చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య అన్నారు. చీరాల మండలం ఈపురు పాలెం సీతారాంపేటలో జరిగిన ఘటనకు సంబంధించి బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హోంమంత్రి వంగలపూడి అనిత రూ.10లక్షల చెక్కును శుక్రవారం రాత్రి బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యకు అందజేశారు. ఆ రూ.10 లక్షల చెక్కును ఈపురుపాలెంలో బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కొండయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబానికి భరించలేని కష్టం వచ్చింది. అందరం అండగా ఉంటాం. ఏ మాత్రం దిగులు చెందొద్దని భరోసా కల్పించారు. సదరు కుటుంబం ఇటీవల జరిగిన ఎన్నికలలో తమకు ఎంతో కష్టపడి పనిచేసిందన్న విషయాన్ని మననం చేశారు. పార్టీ కార్యకర్త అయినా , సానుభూతిపరులైనా ఎవరికి ఏ కష్టం వచ్చినా అటు పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని చెప్పారు. ఉమ్మడి కుటుంబంలా మన ప్రయాణం ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


హత్యకు గురైన సుచరిత తల్లికి రూ.10లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

సింథైట్ ఫ్యాక్టరీ కార్మికుల రాస్తారోకో

మేదరమెట్ల, జూన్ 21 : మేదరమెట్లలోని జాతీయ రహదారిపై సింథైట్ ఫ్యాక్టరీ కార్మికులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కొరిశపాడు ఎస్ఐ వారితో మాట్లాడి అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణ వద్దకు తీసుకువెళ్ళారు. రాస్తారోకో చేస్తే కేసులు నమోదు చేస్తామని, జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కల్పించకూడదని వారిని హెచ్చరించారు. రాస్తారోకో చేయడానికి కారణాలను సీఐ వారిని అడిగి తెలుసుకున్నారు. యాజమాన్యం ఫ్యాక్టరీని మూసి వేస్తామని చెప్పిందని, అందుకే తాము రాస్తారోకో చేస్తున్నామని తెలిపారు. ఫ్యాక్టరీ మూసి వేస్తామంటే ఫ్యాక్టరీ వద్ద ధర్నా చేయాలి లేదా జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కారించుకోవాలి కానీ ఇలా రాస్తారోకో చేయడం ఏమిటని సీఐ శివరామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఈ తరుణంలో అక్కడికి చేరుకున్న స్థానికులు కార్మికులతో వాదనకు దిగారు. 10 వేల మందికిపైగా జనాభా ఉన్న మేదరమెట్ల ప్రజల ఆరోగ్యం ఏమి అయినా పర్వా లేదు కాని, మీ రెండు వందల కుటుంబాల గురించి రోడ్డెక్కుతారా అని అని ప్రశ్నించారు. అయితే ఫ్యాక్టరీలోని ఉద్యోగులు ఎవరూ ఈ రాస్తారోకోలో పాల్గొనలేదు. రాస్తారోకోతో జాతీయరహదారిపై వాహనాలు చాలా దూరం వరకు నిలిచిపోయాయి. సీఐ వారిని హెచ్చరించిన అనంతరం రాస్తారోకోను విరమించారు.


హైవేపై రాస్తారోకో చేస్తున్న సింథైట్ ఫ్యాక్టరీ కార్మికులు

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

మార్టూరు, జూన్ 21: విద్యార్థులు ఆన్‌లైన మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని శ్రీహర్షిణి కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీహర్షిణి కళాశాలలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్నస్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రీసోర్ పర్సన్ వై. రవితేజ అధ్యక్షత వహించగా స్థానిక కెనరా బ్యాంక్ మేనేజరు రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కెనరా బ్యాంక్ మేనేజరు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీలపై డిపాజిట్ ఖాతాలపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. తొలుత అందరూ బ్యాంక్ ఖాతాదారులుగా ఉండాలన్నారు, మొబైల్ బ్యాంకింగ్‌ను వినియోగించుకోవాలని, ఎడ్యుకేషన్ రుణాలు, ఇన్సూరెన్సు తదితర అవకాశాలు గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ ఎస్ కోటేశ్వరరావు, జె చినబాబు, ఏపీయం రాజారత్నం పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం బ్యాంకింగ్ రంగంపై అవగాహన కలిగిఉన్న విద్యార్థులకు బహుమతులను అందచేశారు.


బ్యాంకింగ్ రంగంపై అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న శ్రీహర్షిణి కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు

రాష్ట్ర ఫ్యాప్టో కోశాధికారిగా సుబ్బారావు

స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చింతల సుబ్బారావును రాష్ట్ర ఫ్యాప్టో నూతన కమిటీ కార్యవర్గంలో కోశాధికారిగా ఎన్నుకున్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

వీధికెక్కిన ఆస్తి వివాదం

- మాజీ మంత్రి వద్ద పంచాయితీ

చీరాల, జూన్ 21 : చీరాల నియోజవర్గంలో ప్రముఖులుగా చెలామణి అవుతున్న ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల మధ్య ఆస్తి వివాదం వీధికెక్కింది. ఆ వివాదం మాజీ మంత్రి వద్దకు పంచాయతీకి వెళ్లింది. దీనికి సంబంధించి పలు వ్యాపారవర్గాల్లోను, రాజకీయ వర్గాల్లోను చర్చ సాగుతోంది. చీరాలలోని ఓ సినిమా హాలు, దానికి వెంట ఉన్న ఖాళీ స్థలానికి సంబంధించి క్రయ, విక్రయదారుల మధ్య వివాదం కొంత కాలంగా నివురుగప్పిన నిప్పులా ఉంది. తాజాగా శుక్రవారం ఆ స్థలం వద్ద ఇరు వర్గాలకు చెందిన వారు బలనిరూపణకు దిగారు. ఒకింత తోపులాట, వాగ్వాదాలు జరిగాయి. సదరు వ్యక్తులు సంఘంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్నవారు కావటంతో ఆ దారివెంట రాకపోకలు సాగించేవారు ఆ దృశ్యాలను చూసి రూపాయి దగ్గర చిన్నా, పెద్ద లేదు. అంతా వీధిన పడేవారే అంటూ వ్యాఖ్యానించటం విశేషం. ఈ క్రమంలో సదరు వాదులాట, తోపులాటలను సర్దిపుచ్చి ఓ బంగారు దుకాణం వ్యాపారి పెద్దమనిషి పాత్ర పోషించారు. వీరందరు అంతిమంగా మాజీ మంత్రి వద్దకు పరిష్కారం కోసం, పంచాయితీ నిర్వహించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ ఆస్తివివాదం రాజకీయరంగు పులుముకుందని, వాస్తవాలు క్రమేణా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలతో పాటు, వ్యాపార వర్గాల్లోను చర్చ సాగుతోంది.

తహసీల్దారుకు చిత్రపటాలు అందజేత

ఇంకొల్లు, జూన్ 21: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నూతన చిత్రపటాలను మండల టీడీపీ నేతలు అందజేశారు. తహసీల్దారు ప్రమీలకి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, మాజీ జడ్పీటీసీ గుంజి వెంకట్రావు, వలేరు మార్క్,కరి శ్రీనివాసరావు, బోడావుల శివయ్య, జరుగుల శ్రీను, సాంబయ్య, తపార్టీ నాయకులు పాల్గొన్నారు.


చిత్రపటాలు అందజేస్తున్న టీడీపీ నేతలు

మానసిక ఉల్లాసానికి యోగా

- జూనియర్ సివిల్ న్యాయాధికారి శాంతి

పర్చూరు, జూన్ 21: మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పర్చూరు జూనియర్ సివిల్ న్యాయాధికారి పి.శాంతి అన్నారు. ప్రపంచాయోగా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవనంలో యోగాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక శ్రమతో కొన్ని వ్యాధులు దూరం అవుతాయన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయాలని సూచించారు. రోటరీ ఉపాధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యోగాకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈకార్యక్రమంలో పర్చూరు బార్‌అసోషియేషన్ అధ్యక్షులు దగ్గుబాటి రమణి, న్యాయవాదులు రావి సత్యన్నారాయణ, ఒగ్గిశెట్టి గోవిందరాజులు, ఎం.వీరాంజనేయులు, తులసి రాజేష్, కోర్టు సిబ్బంది, రోటరీ సభ్యులు కోమటి ఆంజనేయులు, కాసా అశోక్‌బాబు పాల్గొన్నారు. అనంతరం యోగా శిక్షణ నిర్వహించారు.


పర్చూరులో యోగాపై మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి శాంతి

యోగాతో శారీరక, మానసిక పటుత్వం

చినగంజాం : క్రమం తప్ప కుండా యోగా సాధనతో శారీరక, మానసిక పటుత్వం పెరుగుతుందని యోగా గురువు వలివేటి వెంకటరామానుజం అన్నారు. మండల పరిధిలోని పలు పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక జడ్పీ పాఠశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. చినగంజాం భావనారాయణస్వామి కల్యాణ మండపంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చినగంజాం జడ్పీపాఠశాల హెచ్.ఎం డి.రత్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలు జయించే..

అద్దంకిటౌన్ : యోగాతో ఆరోగ్య సమస్యలను జయంచి ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించవచ్చు అని ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఎంఈవో బి. సుధాకరరావులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని బొమ్మనంపాడుల ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు యోగాపై శిక్షణ కార్యక్రమం రిటైర్డ్ పీఈటీ ఎన్. గోపాలరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గాయత్రి, బాపట్ల జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం. విష్ణుప్రసాద్, పీడీలు సుబ్బారావు, సుదర్శన్‌రాజు, పీఈటీలు హనుమంతరావు, మధు, గ్రామస్థులు పాల్గొన్నారు

ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం

మార్టూరు : విద్యార్థులు చిన్నతనం నుంచి యోగాపట్ల అవగాహనతో ఉండాలన్నారు. యోగా చేయడం వలన ఆరోగ్యంతో పాటు ఆత్మ విశ్వాసం పెరుగుతుందని చీరాల డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి నిర్మలాదేవి అన్నారు. మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్‌లో ఆమె విద్యార్థులతో మాట్లాడారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని మార్టూరు, వలపర్ల, తదితర జడ్పీ హైస్కూల్స్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు యోగాతో పాటు పలు ఆసనాలను చేయించారు.

పూనూరులో వైభవంగా రథోత్సవం

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 21: యద్దనపూడి మండలంలోని పూనూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. గురువారం రాత్రి దేవస్థానంలో వేణు గోపాల స్వామి కల్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. అనంతరం శనివారం సాయంత్రం రథోత్సవంలో భాగంగా స్వామి వారి దంపతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాలతో పుర వీధులలో ఊరేగించారు. గ్రామస్థులు ఎంతో ఉత్సాహంతో రథోత్సవంలో పాల్గొన్నారు. దేవదాయ అధికారి నాగయ్య పర్యవేక్షణలో కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

ద్రోణాదులలో అంకమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

మార్టూరు, జూన్21: మండలంలోని ద్రోణాదుల గ్రామంలో అంకమ్మ దేవతా శక్తి క్షేత్రంలో 6 వ బ్రహ్మోత్సవాలు రెండు రోజులు నుంచి ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు.శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకం, అలంకరణ, సహస్రనామాలతో కుంకుమార్చన, మహానివేదన, తీర్థప్రసాద వితరణ జరిగింది. అదేవిధంగా శనివారం చండీహోమం నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యుదాఘాతంలో లైన్‌మన్‌కు తీవ్ర గాయాలు

అద్దంకి, జూన్21: విద్యుదాఘాతానికి గురై లైన్‌మన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు అద్దంకి పట్టణంలోని బ్రహ్మానందం కాలనీ రోడ్డులో శు క్రవారం విద్యుత్ మరమ్మతులు చేసేందుకు స్తంభం పైకి ఎక్కిన లైన్‌మన్ ఎన్. నాగేశ్వరరావు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ఎల్‌సీ తీసుకోకపోవటంతో 11 కెవి లైన్ నుంచి విద్యుత్ ప్రసరణ జరిగి విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలిసింది. నాగేశ్వరరావును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ప్రాణాపాయం నుంచి బయటపడ్డప్పటికి ఓ చేయి తీసి వేయాల్సి వస్తుందని వైద్యులు చెప్పినట్లు సమాచారం.

నేడు తాటివారిపాలెంలో సీతారాముల కల్యాణం


మార్టూరు, జూన్ 21: మండలంలోని తాటివారిపాలెం గ్రామంలో శనివారం ఉదయం రామాలయంలో సీతారాములకల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ముప్పాళ్ల శ్రీనివాసాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామాలయం 4 వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం దేవాలయ ప్రాంగణంలో యజ్ఞయాగాదులు, విశేష పూజలు అనంతరం సీతారాముల కల్యాణం నిర్వహిస్తామన్నారు. అనంతరం అన్నదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.












ప్రజానేత
గొట్టిపాటి గారికి
అభినందనలు
ఓటమి ఎరుగని నేత...
అద్దంకి నియోజకవర్గంను
అభివృద్ధి పథంలో నడిపిస్తూ...
అద్దంకి చరిత్రలో తొలిసారి
మంత్రివర్గంలో స్థానం పొంది నేడు
విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
అభినందన మందారమాల..
వారు భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు
అధిరోహించాలని కోరుకుంటూ...
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
బొడ్డపాటి రవిబాబు
రవి బార్ & రెస్టారెంట్, అద్దంకి


గొట్టిపాటికి శుభాకాంక్షలు
జనహృదయనేత, రైతుల, పేదల పక్షపాతి,
నిరంతరం అభివృద్ధికి పాటుపడుతూ
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ...
ఓటమి ఎరుగని నాయకుడు
వరుసగా 5 సార్లు శాసనసభకు ఎన్నికైన
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
నేడు విద్యుత్ శాఖామాత్యులుగా బాధ్యతలు
చేపడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు...
మరెన్నో ఉన్నత పదవులు
అధిరోహించాలని కోరుకుంటూ...
కోటా శ్రీనివాసరావు
తెలుగుదేశం నాయకులు
కుర్రవానిపాలెం
నాదెండ్ల భవన్నారాయణ
శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్,
శ్రీలక్ష్మీ శ్రీనివాస ట్రేడింగ్
దేవదుర్గ - కర్ణాటక
వజ్జా సతీష్
జయశ్రీ ట్రేడర్స్
దేవదుర్గ - కర్ణాటక
నాదెండ్ల లక్ష్మయ్యచౌదరి
తెలుగుదేశం నాయకులు
కుర్రవానిపాలెం
నాదెండ్ల సురేష్‌బాబు
శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీస్
ఆలమేల్, కర్ణాటక
శ్రీ గొట్టిపాటి
రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
కుర్రవానిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,
ఎస్సీ కాలనీ తెలుగుదేశం కార్యకర్తలు


శుభాకాంక్షలు
అద్దంకిని సొంత అడ్డాగా చేసుకొని ఘన విజయాలతో
విజయ దుందుభి మోగిస్తూ... అద్దంకి చరిత్రలో తొలిసారి మంత్రి పదవి
దక్కించుకొని నేడు విద్యుత్ శాఖామాత్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి శుభాకాంక్షలు..
వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని
కోరుకుంటూ...
సందిరెడ్డి రమేష్
పిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
సందిరెడ్డి శ్రీనివాసరావు
మాజీ జడ్పీటీసీ
యేజెండ్ల నాగరాజు
19వ వార్డు కౌన్సిలర్
దామా హనుమంతరావు
టిడిపి సీనియర్ నాయకులు
మాగులూరి తిరుపతమ్మ గోపి
4వ వార్డు కౌన్సిలర్
మిద్దెబోయిన పాపారావు
2వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్
యర్రాకుల రామాంజనేయులు
టిడిపి బిసి సెల్ నాయకులు
మద్దా ఆంజనేయులు
మాజీ వార్డు మెంబర్
నాదెండ్ల సుబ్బారావు
మున్సిపల్ కాంట్రాక్టర్
ఆకుల కోటేశ్వరరావు
మాజీ వార్డు మెంబర్
షేక్ వలి
17వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్
షేక్ రహమాన్
1వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్
షేక్ ఖాశింసాహెబ్
మాజీ వార్డు మెంబర్
యేజెండ్ల ఆంజనేయులు
శింగరకొండ ట్రస్టు బోర్డు మాజీ మెంబర్
అద్దంకి హనుమంతరావు
తాడిబోయిన వెంకటేశ్వర్లు
మేదరమెట్ల నరశింహారావు
గోరంట్ల కోటేశ్వరరావు (జి.కె.)
బెజవాడ రామారావు
గోరంట్ల పేరయ్య
మలాది నారాయణ
పోతినేని కిషోర్
గోరంట్ల చంద్రశేఖర్
నరిశెట్టి విజయ్
నరిశెట్టి సాంబయ్య
మెల్లెంపూడి శ్రీహరి
సందిరెడ్డి వీరాంజనేయులు
మలాది రంగారావు
కాకాని సురేష్
యర్రగుంట్ల ఖగరాజం
నరిశెట్టి నారాయణ
నరిశెట్టి లక్ష్మణరావు
కాకాని తిరుమలరావు
మలాది భగవాన్
కన్నెబోయిన గణేష్
ఇక్కుర్తి కొండలు
కావూరి నాగమ్మ
కొండ్రు వీరాంజనేయులు
మంగమూరి శేషగిరిరావు
నాగులపాడు సొసైటీ మాజీ డైరెక్టర్
జాగర్లమూడి వేణు
అడుసుమల్లి వెంకటేశ్వర్లు (చిన్నా)
షేక్ మీరావలి, RMP
పింగలి రాఘవరావు